www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
25.01.2024
సంపుటి:2 సంచిక:96

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్

### వికారాబాద్ జిల్లా దామగుడెంలో ఏర్పాటుకు రెడీ

- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన అధికారులు
- భూములు బదిలీ చేసేందుకు సీఎం కీలక నిర్ణయం

> “ సముద్రం, నౌకాశ్రయాలు ఏవీ లేకపోయినా కీలకమైన రాడార్ స్టేషన్‌కు తెలంగాణను కీలకమైన ప్రాంతంగా నేవీ శాఖ ఎంచుకుంది. దేశంలోనే రెండో వీఎల్‌ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ స్టేషన్‌ను వికారాబాద్ జిల్లాలో నెలకొల్పాలని భావించింది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికాదళం వీఎల్‌ఎఫ్ కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్‌గా వాడుకోవాలని అనుకుంటోంది. ఇందుకోసం వికారాబాద్ మండలం పూడూరు సమీపంలోని దామగూడెం అటవీ ప్రాంతాన్ని ఎంపిక చేసుకుంది. అక్కడే ఆ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దేశంలో మొదటిది తమిళనాడులోని తిరునెల్వేలిలో ఐఎన్‌ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్‌గా 1990 నుంచి పని చేస్తుండగా రెండో స్టేషన్‌కు దామగూడెం అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ గుర్తించింది.

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ఈ స్టేషన్‌ను ఇక్కడ నెలకొల్పడానికి దాదాపు 15 ఏళ్లుగా (2010 నుంచి) నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులు, ఇతర క్లియరెన్స్‌లు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో ఇది గాడిన పడలేదు. భూముల కేటాయింపులో ఆశించిన పురోగతి లేకపోవడంతో పెండింగ్‌లో పడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులను తొలగించారు. కమోడోర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ బుధవారం సీఎంను సచివాలయంలో కలిసి దీని ఏర్పాటుపై చర్చించారు. వికారాబాద్ డీఎఫ్‌వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని 1,174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి ప్రభుత్వం అప్పగించింది. నేవీ ప్రతిపాదనలకు కేంద్ర అటవీ పర్యావరణ శాఖ 2014లోనే ఆమోదం తెలిపింది. అటవీ భూమి అప్పగించేందుకు రూ.133.54 కోట్ల కాంపా నిధులు, భూ సంరక్షణ చర్యలకు చేపట్టే పనులకు మరో రూ.18.56 కోట్లను నేవీ చెల్లించింది. ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ.. కోర్టులో దామగూడెం


..మిగతా 2 లో



## అయోధ్యకు అప్పుడే వెళ్లకండి

- రద్దీ దృష్ట్యా వాయిదా వేసుకోండి
- కేంద్రమంత్రులకు మోడీ సూచన

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



అయోధ్యలో నూతనంగా ప్రతిష్ఠించిన బాలరాముడిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తడంతో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన కేబినెట్ మంత్రులకు కొన్ని సూచనలు చేసినట్లు సమాచారం. రద్దీ దృష్ట్యా ప్రస్తుతానికి అయోధ్య దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కోరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ‘‘అయోధ్యలో రద్దీ ఎక్కువగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వీఐపీ ప్రోటోకాల్స్ వారికి అసౌకర్యం కలిగిస్తాయి. అందువల్ల కేంద్రమంత్రులు మార్చిలో బాలరాముడిని దర్శించుకుంటే మంచిదని భావిస్తున్నా. ప్రస్తుతానికి మీరు అక్కడికి వెళ్లొద్దు’’ అని బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో మోదీ సూచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం సాధారణ భక్తులను మంగళవారం నుంచి అనుమతించిన సంగతి తెలిసిందే. దీంతో అయోధ్యలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తొలిరోజు సుమారు ఐదు లక్షల మంది దర్శించుకోగా బుధవారం కూడా పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రద్దీని తగ్గించేందుకు లఖ్‌నవూ నుంచి అయోధ్యకు బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రైవేటు వాహనాలను నగరంలోకి అనుమతించడం లేదని తెలిపారు.

## అవిశ్వాస అస్త్రంతో.. కదులుతున్న ‘గులాబీ’ పునాదులు

- కాంగ్రెస్ పార్టీ దెబ్బకు బీఆర్‌ఎస్ ఉక్కిరి బిక్కిరి..
- రాష్ట్రంలోని 28 మున్సిపాలిటీల్లో 10 హస్తగతం
- లోక్‌సభ ఎన్నికలే టార్గెట్‌గా అధికారపార్టీ దూకుడు
- 12 నుంచి 14 ఎంపీ స్థానాల్లో గెలుపే లక్ష్యం
- జిల్లాలపై మంత్రుల ఫోకస్‌తో కాంగ్రెస్‌క్యాడర్‌జోష్
- చెల్లాచెదురవుతున్న గులాబీ పార్టీ సెకండ్‌క్యాడర్
- రివ్యూ, ఫీడ్‌బ్యాక్‌లతో సరిపెడుతున్న బీఆర్‌ఎస్ నేతలు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో టార్గెట్ ఫిక్స్ చేసుకున్న అధికార కాంగ్రెస్‌పార్టీ నేతలు గ్రౌండ్ లెవల్లోనూ పార్టీ బలోపేతంపై ఫోకస్‌పెట్టారు. అవిశ్వాసం అస్త్రంతో ఇప్పటికే రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీల్లో బీఆర్‌ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు. మరో 18 మున్సిపాలిటీల్లోనూ అదే సీన్ రిపీట్ అయ్యే ఛాన్స్‌కనిపిస్తోంది.

**క్షేత్రస్థాయిలో బలపడుతున్న కాంగ్రెస్..**

మరోవైపు రాష్ట్రంలో అధికారం మారడంతో రాజకీయ సమీకరణాలు కూడా వేగంగా మారుతున్నాయి. బీఆర్‌ఎస్ లోకల్ లీడర్లు కాంగ్రెస్‌కు జై కొడుతూ.. సొంత పార్టీ నేతలపైనే అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెడుతున్నారు. పలు చోట్ల

..మిగతా 2 లో

**14 ఎంపీ సీట్లే టార్గెట్‌గా అడుగులు..**

లోక్‌సభ ఎన్నికల్లో 12 నుంచి 14 ఎంపీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పక్కా ప్లాన్‌తో అడుగులు వేస్తోంది. ఓవైపు ఆరు గ్యారంటీలను అస్త్రంగా భావిస్తున్న హస్తం పార్టీ.. వాటి అమలు దిశగా వ్యూహాలు రచిస్తోంది. ‘అభయ హస్తం’ పేరుతో 10 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. ఇప్పటికే దాదాపు డేటా ఎంట్రీ ప్రక్రియ ముగియడంతో అమలుపై ఫోకస్ పెట్టనుంది. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు హామీలు అమల్లోకి వచ్చాయి. వచ్చే నెల నుంచి 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని డిసైడ్ చేశారు.



## కాంగ్రెస్ పార్టీవి ‘420’ హామీలు

- త్వరలోనే నడిరోడ్డుపై బట్టలిప్పి నిలబెడతాం..
- ఎన్నికల పేరుతో హామీలు వాయిదా వేసే ప్రయత్నం
- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీ పక్కా
- ఒక సోషల్‌మీడియా వారియర్ 2 వేల ఓట్లకు సమానం
- కరీంనగర్ సోషల్ మీడియా వారియర్స్ మీటింగ్‌లో కేటీఆర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అధికార కాంగ్రెస్ పార్టీపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినవి ‘420’ హామీలని విమర్శలు గుప్పించారు. బుధవారం కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్పొరేటర్లతో కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం కరీంనగర్ సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదని.. మొత్తం 420 హామీలు ఇచ్చిందని అన్నారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన

..మిగతా 2 లో



## వంద రోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తం

- వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేస్తం
- త్వరలో గందమల్ల ప్రాజెక్టును పూర్తి చేస్తం
- స్క్రాప్ కింద గులాబీ కారు షెడ్డులోకి వెళ్లడం ఖాయం
- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- యాదాద్రి జిల్లాలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

..మిగతా 2 లో



## ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నం

- బీసీ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్
- టీఎన్జీవో డైరీ, క్యాలెండర్‌ఆవిష్కరణ

..మిగతా 2 లో

## ఏసీబీ వలలో.. హెచ్ఎండీఏ అవినీతి తిమింగలం

- మాజీ డైరెక్టర్ బాలకృష్ణ ఇంటిపై దాడులు
- ఏక కాలంలో 14 ప్రాంతాల్లో తనిఖీలు
- ఆయనతో పనిచేసిన ఆఫీసర్ల ఫోన్లు స్విచాఫ్
- పలు అవినీతి పత్రాలను దాచేందుకు యత్నం
- హైరైజ్ బిల్డింగ్స్ పర్మిషన్లలో బాలకృష్ణ ఇష్టారాజ్యం
- రూ. 500 కోట్లకుపైగా అవినీతి జరిగినట్టు అంచనా
- ఇప్పటి వరకు రూ.100 కోట్ల ఆస్తులు గుర్తింపు

..మిగతా 2 లో



## అవిశ్వాస అస్త్రంతో.. కదులుతున్న

# ‘గులాబీ’ పునాదులు

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ కౌన్సిలర్లు, జడ్పీటీసీలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. దీంతో లోక్‌సభ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోంది.

**అవిశ్వాస అస్త్రాలతో ‘హస్తం’ జోష్**

అవిశ్వాస తీర్మానాలతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయం వేడెక్కింది. 8 ఉమ్మడి జిల్లాల్లోని మొత్తం 28 మున్సిపాలిటీల్లో ఆదిలాబాద్‌లో 4, మెదక్‌లో 2, నల్గొండలో 3, నిజామాబాద్‌లో ఒక చోట అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఈ పది మున్సిపాలిటీలు ఇప్పటికే కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. మరో 18 మున్సిపాలిటీల్లో అవిశ్వాసానికి నోటీసులివ్వగా.. వచ్చే నెలలో వాటిపై స్పష్టత రానుంది. అవి కూడా కాంగ్రెస్ పార్టీనే నెగ్గే అవకాశం కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ దూకుడు కొనసాగిస్తుంటే.. బీఆర్ఎస్ మాత్రం పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేస్తూ కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంది. వచ్చే నెలలో అసెంబ్లీ నియోజకవర్గాలపై రివ్యూ చేయాలని బీఆర్ఎస్ పెద్దలు నిర్ణయించారు.

# తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్

**మొదటిపేజీ తరువాయి**

ఫారెస్ట్ ప్రొటెక్షన్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదించిన అటవీ ప్రాంతంలో ఒక ఆలయం ఉన్నందున భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని, అనుమతులపై ఆంక్షలు పెట్టబోమని నేవీ స్పష్టత ఇచ్చింది. నేవీ స్టేషన్‌తో పాటు ఏర్పడే టౌన్‌షిప్‌లో స్కూళ్లు, హాస్పిటళ్లు, బ్యాంకులు, మార్కెట్లు ఉంటాయి. ఈ నేవీ యూనిట్‌లో దాదాపు 600 మంది నావికాదళంతో పాటు ఇతర సాధారణ పౌరులు ఉంటారు. దాదాపు మూడు వేల మంది ఈ టౌన్‌షిప్‌లో నివసించనున్నారు. విస్తృతంగా మొక్కలు నాటి పెంచడం ద్వారా ఈ ప్రాంతంలో జీవ వైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు నేవీ స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగానే దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ దాదాపు 27 కి.మీ రోడ్ల నిర్మాణం జరగనుంది. నేవీ ప్రతిపాదనల ప్రకారం ఇప్పటి నుంచి పనులు మొదలుపెడితే మూడేళ్ల తరువాత (2027లో) కొత్త వీఎల్ఎఫ్ స్టేషన్ ఫంక్షనింగ్‌లోకి రానుంది.

**సీఎం రేవంత్‌ను కలిసిన అవార్డు గ్రహీతలు**

మన రాష్ట్రానికి చెందిన అర్జున అవార్డు గ్రహీతలు, ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలు బుధవారం సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రతి క్రీడాకారుడిని పలకరించి వారి విజయాలు, భవిష్యత్‌టోర్నీలను అడిగి తెలుసుకున్నారు. విజేతలందరినీ సీఎం శాలువాలతో సత్కరించి, వారి విజయాలకు గుర్తుగా పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. తెలంగాణలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం తగినంత ప్రోత్సహం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలందరూ తమ పతకాలను, అవార్డులను సగర్వంగా ముఖ్యమంత్రికి చూపించారు. సీఎం అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. హుసాముద్దీన్ (బాక్సింగ్, కామన్వెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేత), ఈషా సింగ్ (షూటింగ్ , ఆసియా క్రీడలు 2023 బంగారు పతక విజేత), ఆసియా క్రీడలు 2023లో పాల్గొన్న నిఖత్ జరీన్ (బాక్సింగ్‌లో కాంస్య పతకం), కినాన్ చెనై డారియస్ (షూటింగ్‌లో బంగారు పతక విజేత), అగసర నందిని (అథ్లెటిక్స్‌లో కాంస్య పతక విజేత), ఎన్. సిక్కి రెడ్డి (బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్) పి. గాయత్రి గోపీచంద్ (బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్). పారా అథ్లెట్, పారా గేమ్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ అయిన జీవన్‌జీ దీప్తి ముఖ్యమంత్రిని కలిశారు

**బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్ తో సీఎం భేటీ**

లండన్‌లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్ లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు సీఎం ఎ. రేవంత్‌రెడ్డి బ్రిటీష్‌హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్‌తో తన ఆలోచనలను పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు. అదే మోడల్ లో హైదరాబాద్ లో మూసీనది పునరుజ్జీవింపజేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. సీఎం దార్శనికతకు, నది పరీవాహిక ప్రాంత అభివృధి చేపట్టటం పట్ల బ్రిటీష్ హై కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్, ఎకో టూరిజం కు తమ సహకారం ఉంటుందని ఎల్లిస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమీషనర్ గారేత్ వైన్ ఒవేన్ తదితరులు పాల్గొన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి కొత్త కాన్వాయ్..**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కొత్త కాన్వాయ్ వచ్చింది. నిన్నటి వరకు తెల్ల రంగులో ఉన్న వాహనాలు.. జనవరి 24వ తేదీన మాత్రం నల్ల రంగులో కనిపించాయి. కొత్త కాన్వాయ్ తోపాటు.. కొత్త కార్లు రావటం విశేషం. అదే విధంగా సీఎం రేవంత్ రెడ్డి భద్రత విషయంలోనూ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకున్నది. కొత్త సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. గతంలో కేసీఆర్ దగ్గర పని చేసిన సెక్యూరిటీ టీం మొత్తాన్ని తొలగించి.. కొత్త వారికి ఆ బాధ్యతలు అప్పగించింది. నెల రోజులుగా తెల్ల రంగు కార్లలోనే తిరిగిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు సడెన్ గా నల్ల రంగు కార్ల కాన్వాయ్ కు మారడం ఆసక్తిగా మారింది. అదే విధంగా ఇంటెలిజెన్స్ విభాగంలోనూ భారీ మార్పులు చేసింది ప్రభుత్వం. కేసీఆర్ హయాంలో ఆయన దగ్గర పని చేసిన వారి స్థానంలో.. కొత్త వారిని నియమించింది ప్రభుత్వం. ప్రభుత్వానికి సంబంధించిన అంశాలు లీక్ అవుతున్నాయనే అనుమానంతో.. ఈ ప్రక్షాళన చేసింది సర్కార్. ప్రభుత్వం మారినప్పుడల్లా ఇలాంటి చేర్పులు, మార్పులు సహజమే. కొత్త ప్రభుత్వంలో కొత్త బృందాలు.. అధికారుల మార్పు అనేది మామూలే అంటున్నారు ఉన్నతాధికారులు. కీలకమైన శాఖలు, భద్రతా వ్యవహారాలకు సంబంధించిన శాఖల్లో చేర్పులు మార్పులు జరగటం మామూలే అనేది అధికారులు చెబుతున్న మాట. పాలనపై దృష్టి పెట్టాలని భావించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. కాన్వాయ్ మార్పుతోపాటు సెక్యూరిటీ, ఇంటెలిజెన్స్ విభాగాలను మరింత పటిష్ఠం చేసుకుంటున్నారు సీఎం రేవంత్ రెడ్డి. మిగతా అన్ని శాఖల్లో చేర్పులు మార్పులను వేగవంతం చేయాలని భావిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం.



# పార్టీ మారే ప్రసక్తే లేదు

- వెయ్యి సార్లు అయిన సీఎంను కలుస్తాం
- చచ్చే వరకు బీఆర్ఎస్‌లోనే ఉంటాం
- పార్టీ మార్పుపై ఉమ్మడి మెదక్ ఎమ్మెల్యేలు క్లారిటీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తాము పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు భారాస ఎమ్మెల్యేలు ఖండించారు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామని చెప్పారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి ఆ ఎమ్మెల్యేలు వెళ్లిన సంగతి తెలిసిందే. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), కొత్త ప్రభాకర్‌రెడ్డి (దుబ్బాక), కె.మాణిక్‌రావు (జహీరాబాద్) సీఎంను కలిశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఒకేసారి సీఎంతో భేటీ కావడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడారు.

‘మేం ఎవరితోనూ చర్చలు జరపలేదు. మెదక్ జిల్లా సమస్యలు వివరించేందుకే సీఎంను కలిశాం. దీనిపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు.. ఇది సరికాదు. మా ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే పరువునష్టం దావా వేయాల్సి ఉంటుంది. పార్టీపై గౌరవం ఉంది. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. నియోజకవర్గాల సమస్యలు, అభివృద్ధి గురించి సీఎంకు చెప్పడం మా హక్కు. మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరాం’అని సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు.

‘సీఎం కలిసి మెదక్ జిల్లా సమస్యల గురించి చెప్పాం. మొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరా. తెలంగాణ ఉద్యమం ఆరంభం నుంచి భారాసలోనే ఉన్నాం. అలాంటిది కాంగ్రెస్‌లో మేం ఎందుకు చేరుతాం? మెదక్ జిల్లాలో ప్రొటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేశాం. సీఎం, మంత్రులు, అధికారులను కలవడం తప్పా? కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. వాటిని ఎప్పటినుంచి అమలు చేస్తారని అడుగుతున్నాం. రెండు వారాలైనా మల్లన్నసాగర్ నుంచి నీళ్లు వదలడం లేదు. వచ్చే ఎన్నికల్లో మెదక్ పార్లమెంటులో ఎగిరేది గులాబీ జెండానే’అని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# వంద రోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తం

- వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేస్తం
- త్వరలో గంధమల్ల ప్రాజెక్టును పూర్తి చేస్తం
- స్క్రాప్ కింద గులాబీ కారు షెడ్డులోకి వెళ్లడం ఖాయం
- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- యాదాద్రి జిల్లాలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



**విశాల భారతి, భువనగిరి:**

బీఆర్ఎస్ నేతల పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. ఐదు ఆరు నెలల్లో బీఆర్ఎస్ నేతలు తీహార్ జైల్లో ఉంటారని అన్నారు. కేటీఆర్ కారు సర్వీసింగ్ కి పోయిందని అంటున్నారని, కానీ కారు సర్వీసింగ్ కు కాదు ఫిట్ నెస్ అయిపోయి స్క్రాప్ కింద షెడ్డుకు పోయిందని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్ట్ లను భర్తీ చేస్తామన్నారు. గంధమల్ల ప్రాజెక్టును పూర్తి చేసి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గనికి వచ్చిన మొదటిసారి రూ.100 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు చేశానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. వందరోజులలో అభయ హస్తం గ్యారంటీలు పథకాలను అమలు చేస్తామని వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. యాదరిగుట్ట పట్టణంలోని పాదాల వద్ద ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం ఆటో కార్మికుల సమస్యల గురించి కార్మికులతో మాట్లాడారు. ఆ తర్వాత యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి ఆశీర్వచనం చేసారు. ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, ప్రభుత్వ బీర్ల ఐలయ్యకు అందజేశారు. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్స్ లో అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. యాదాద్రి ఆలయానికి సంబంధించిన పలు విషయాలను చర్చించారు. పెద్ద కందుకూరు గ్రామంలోని మహిళా సంఘం భవనం, గ్రామ గ్రంథాలయన్నీ, అంబేద్కర్ విగ్రహాన్ని, ప్రారంభించారు.. పెద్ద కందుకూరుతాళ్ల గూడెం మధ్య ఉన్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు అనంతరం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి జైన్ మందిరంకి వెళ్లే మధ్యలో ఉన్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..హాజీపూర్ లో బ్రిడ్జి నిర్మాణంతో దూరాభారం తగ్గుతుందని, బ్రిడ్జి శాంక్షన్ చేసిన మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షులు వి రాజశేఖర్ రెడ్డి గారికి విశాల భారతి నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేసిన కీర్తి మీడియా హౌస్ డైరెక్టర్ అశోక్.

# కాంగ్రెస్ పార్టీవి ‘420’ హామీలు

**మొదటిపేజీ తరువాయి**

420 హామీలన్ని అమలు చేయకపోతే బట్టలు విప్పి కాంగ్రెస్ నేతలను నడిరోడ్డుపై నిలబెడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల పేరుతో హామీల అమలును వాయిదా వేయాలని చూస్తోందని.. ఎంపీ ఎన్నికలకు ముందే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ప్రజలు ఇప్పటికీ విశ్వాసంతో ఉన్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన.. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తోందని దీమా వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఓటమి పెద్ద ఓటమేమి కాదని.. 39 సీట్లు రావడం చిన్న విషయం కాదు అని అభిప్రయపడ్డారు. ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయని.. కేసులకు ఎవరూ భయపడొద్దు, అధైర్య భయపడొద్దని కార్యకర్తలకు కేటీఆర్ ధైర్యం చెప్పారు.

‘నిజం కడపదాటేలోగా అబద్ధం ఊరంతా తిరిగి వస్తుందని పెద్దలు చెబుతారు. ఒక్క అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని అంటారు. నూరు అబద్ధాలు చెప్పయినా లగ్గం చేయాలంటరు. దాన్ని నమ్ముకునే మోదీ ప్రధాని అయ్యారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండు’ అని కేటీఆర్ అన్నారు. ‘ఎన్నికల్లో ఎవరన్న వచ్చి బిల్లు అడిగితే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పిండు.. రేవంత్‌రెడ్డి సోనియమ్మ కడుతదని చెప్పిండు. ఇదేం నా సొంత కవిత్వం కాదు. నాకేమీ అక్కసు లేదు. నవంబర్, డిసెంబర్ బిల్లు కట్టకండి.. మేమే కడతమని ఒకాయన అన్నడు.. సోనియాగాంధీ కడుతుందని కడుతుందని మరొకరు అన్నరు’ అని కేటీఆర్ గుర్తు చేశారు. ‘అందుకే నేను మీ అందరికీ విజ్ఞప్తి చేసింది. సోషల్ మీడియా పవర్ ఏంటంటే.. ఇక్కడ కూర్చున్నది 1750 మంది కానీ.. మీ పవర్ ఒక్కొక్కరు వెయ్యి రెండువేల ఓట్లను ఇన్ఫ్లుయెన్స్ చేసే శక్తి ఉన్నవారు. 1969లో తెలంగాణ మొదటి దశ ఉద్యమం జరిగిన నాడు ఊర్లలో పేపర్లు లేవు. ఇవాళ్టి పేపర్ రేపు, ఎల్లుండి వచ్చేది. ఆల్ ఇండియా ఉంటే గవర్నమెంట్ కంట్రోల్‌లో ఉండేది. వారికి బుద్ధిపుడితే వార్త వేయాలే.. లేకపోతే లేదు. అయినా తెలంగాణ ఉద్యమం దావానలంలా అంటుకున్నది. ఊరు ఊరుకు అంటుకున్నది ఎట్లా..? ఒకరికొకరు చెప్పుకున్నరు. బిడ్డ తెలంగాణ వస్తేనే మనకు న్యాయం, లాభం జరుగుతుంది.. తెలంగాణ వస్తేనే ఇన్సాఫ్ దొరుకుతుందని ఆ నాడు ఒకరికొకరు చెప్పుకున్నరు. ఆ నాడు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లేదు. సోషల్ మీడియా కూడా లేని రోజుల్లో ఉద్యమాన్ని ఆ రోజు ఇంటింటికి అంటించారు. ఒక దీపంతో ఒక దీపాన్ని వెలిగించినట్లు’గా అన్నారు.

‘ఆ తర్వాత పేపర్లు పెరిగాయ్. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. కానీ వాటన్నింటిని తలదన్నేది సోషల్ మీడియా. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్‌బుక్ ఈ ఐదు అస్త్రాలను పదునుగా వాడి లేనిది ఉన్నట్టు.. ఉన్నది లేనట్టు చేస్తారు. పెద్దలు చెబుతారు. నిజం కడప దాటేలోపట.. అబద్ధం ఊరంతా తిరిగి వస్తుందని చెబుతరు. ఒక్క అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని అంటారు.. నూరు అబద్ధాలు చెప్పయినా లగ్గం చేయాలంటరు. దాన్ని నమ్ముకునే మోదీ ప్రధాని అయ్యారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండు. ఎట్లంటే వాళ్ల హామీలు, మాటలు చూడండి. నిజంగా చెప్పాలంటే కాంగ్రెసోళ్లు కూడా కలలో కూడా అనుకోలేదు అధికారంలోకి వస్తామని. ఇవన్నీ నిలబెట్టుకోవాల్సి వస్తుంది అనుకోలేదు. నోటికి ఎంత వస్తే అంత చెప్పుకుంటూ వెళ్లారు. బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీ.. ఏదిపడితే ఫ్రీ అనుకుంటూ వెళ్లారు. ‘420’హామీలను దొరుకబడుతమ్ అని అనుకోలేదు’ అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు.



# మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

వ్యవసాయ ఆధారిత కుటీర పరిశ్రమల ఏర్పాటు, పర్యాటక, సాఫ్ట్‌వేర్ రంగాలతో స్వయం సహాయక బృందాలను అనుసంధానం చేయడం ద్వారా మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సెక్రటేరియట్‌లో పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలకు సంబంధించి బడ్జెట్ అంచనాల రూపకల్పనపై సమావేశం ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వుమెన్‌అండ్ చైల్డ్‌వెల్ఫేర్‌శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 4,37, 899 స్వయం సహాయక బృందాలలో ఉన్న 46 ,68 ,284 మహిళా సభ్యుల ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళా సంఘాలకు అందించే రుణాలతో గ్రామీణ, వ్యవసాయ రంగ ఆధారిత వాణిజ్యం చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేయించాలన్నారు. ప్రస్తుత మార్కెట్ లో ఆర్గానిక్ పంట ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నందున, ఎస్.హెచ్.జి లను ఆర్గానిక్ ఫార్మింగ్ వైపు మళ్లించాలన్నారు. రాష్ట్రంలోని పలు గ్రామాల్లో గతంలోనే పటిష్టమైన మంచినీటి సరఫరా కల్పనకు పైప్ లైన్లు, నీటి వనరులున్నప్పటికీ వాటిని మూసి వేసి దూరము నుండి భగీరథ పేరుతొ పైప్ లైన్లు వేశారని, ఏ గ్రామంలో నైనా నీటి సరఫరా ఆగిపోతే, వాటిని నియమిత కాలంలో పునరుద్ధరించడానికి టైం లైన్లను పెట్టుకోవాలని పేర్కొన్నారు. చిన్న పిల్లలు రాష్ట్ర సంపదలా భావించాలని, నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద చిన్న పిల్లలను చూపిస్తూ యాచించే వారిని గుర్తించి పిల్లలను కాపాడటానికి తగు చర్యలు చేపట్టాలని మహిళా, శిశు సంక్షేమ శాఖపై సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. జిహెచ్ఎంసి, పోలీస్, మహిళ శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పదవతరగతి తరువాత విద్యకు దూరం అవుతున్న బాలికలను గుర్తించి వారి భవిష్యత్తులో స్థిరపడే విధంగా వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జంట నగరాలకు వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేటువంటి రోగుల ఆటేండర్లు ముఖ్యంగా మహిళలు, వారి పిల్లలు ఆసుపత్రుల వద్ద ఉండటానికి కావాల్సిన షెల్టర్లు, వారికి ఆహారం అందించేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ట్రైబల్ ఏరియాలోని పిల్లలలో పోషకార లోపం అధికంగా ఉన్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆదిలాబాద్ జిల్లాలతో సహా, ఏజెన్సీ ప్రాంతాలు, అచ్చంపేట లలో గిరిజన బాల బాలికల్లో ఎక్కువగా ఉందని తెలిపారు. దీని నివారణకు వైద్య ఆరోగ్య శాఖతో కలసి మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రణాలికను రూపొందించాలని అన్నారు. శిశు కేంద్రాలలో ఉన్న విద్యార్థులను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లాంటి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ మాట్లాడుతూ, రానున్న వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలకు గతంలోకన్నా అధిక నిధులను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, రాష్ట్ర ఆర్థిక శాఖ కమీషన్ కార్యదర్శి స్మితా సబర్వాల్, పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ హనుమంత రావు, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరి హరిత, డిప్యూటి సీఎం సెక్రటరి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నం

- బీసీ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్
- టీఎన్జీవో డైరీ, క్యాలెండర్‌ఆవిష్కరణ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

‘ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు కలిస్తేనే పరిపాలన’ అని కాంగ్రెస్‌ప్రభుత్వంలో అలాంటి ప్రజా సంక్షేమ పరిపాలన కొనసాగుతోందని బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌అన్నారు. బుధవారం టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రొఫెసర్‌కోదండరాం, కాంగ్రెస్‌నేత అద్దంకి దయాకర్ ముఖ్య, విశిష్ట అతిథులుగాహాజరయ్యారు. డైరీ, క్యాలెండర్‌ఆవిష్కరించిన అనంతరం మంత్రి ప్రభాకర్‌గౌడ్‌మాట్లాడుతూ.. అధికారులు ప్రజల దగ్గర నుంచి తీసుకున్న అనుభవాలను స్వీకరించి ప్రభుత్వాలతో చర్చించాలన్నారు. డిసెంబర్ 7 న మంత్రివర్గ ప్రమాణ స్వీకారం చేసినప్పుడే ప్రజా పాలన ప్రారంభమైందన్నారు. ‘ప్రజలకు స్వేచ్ఛ అనే పదానికి అర్థం ఉండే విధంగా పాలన అందిస్తున్నాం. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం , రూ. 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ బీమా అమలు చేశాం. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ఆరు గ్యారంటీ స్కీమ్స్ కి సంబంధించి ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించాం. గతంలో అప్లికేషన్లకు రూ. 200, 300 వరకు అయ్యేవి. ఇప్పుడు ఉచితంగా మేమే తీసుకున్నాం. కోటి 5 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు కూడా కాకముందే అసంతృప్తిగా ఉన్నారు. అప్పుడే ‘420’ అంటున్నారు. కచ్చితంగా ఆరు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసి తీరుతాం’ అని పొన్నం అన్నారు. గతంలో ఎన్జీవో నాయకులు ప్రభుత్వనికి తాబేదారులుగా మారి ప్రభుత్వం లోపల చెంచాలుగా మారారని మంత్రి ఘాటుగా విమర్శించారు. 2004 -14 మధ్య గ్రీన్ ఛానెల్ వేసి స్కాలర్ షిప్ లు అమలు చేశాం. వాళ్లున్న పదేండ్లలో అస్తవ్యస్తం అయింది. 40 వేల మంది ఆర్టీసీ కార్మికులు ఉచిత బస్సు కోసం శ్రమిస్తున్నారు. ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నారు. ఆటో కార్మికులకు నెల కు 15 వేలు ఇచ్చేలా కొట్లాడాలని చెబుతున్నారు..ఇది సాధ్యమయ్యేనా? అని పొన్నం ప్రశ్నించారు.



# మెదక్ సీటు కోసం కేసీఆర్ ఫ్యామిలీలో లొల్లి



- ఆ సీటును కవిత అడుగుతున్నారు
- సీఎంను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడం వెనక హరీశ్ హస్తం
- సీట్లు అమ్ముకోవడం, దండుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యం
- బావ, బావమరుదులకు పడటం లేదు
- బీజేపీ నేత రఘునందన్ రావు విమర్శలు

**విశాలభారతి,హైదరాబాద్:**

సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అనుమతితోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత రఘునందరన్ రావు అన్నారు. మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎంను కలవడంపై ఆయన స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో మెదక్ ఎంపీ సీటు కోసం గొడవలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ స్థానం కోసం కవిత పట్టుబడుతున్నారని.. అందుకే జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు అలర్ట్ అవుతున్నారని అన్నారు. పార్టీలో బావ బావమరుదులకు పడడం లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారనే.. వారితో బలవంతంగా ప్రెస్ మీట్ పెట్టించారని మండిపడ్డారు. సీట్లు అమ్ముకోవడం, దండుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఉద్యమాల అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని, అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమకారులను బీఆర్ఎస్ ఏనాడూ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఓటమి కోసం తాము ఎవరితోనూ పొత్తులు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ పైనా విమర్శలు**

ఒకప్పుడు ఎవరు ఏది చేస్తే అదే వారికి తిరిగి వస్తుందనడానికి నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎంను కలవడమే నిదర్శనమని రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. మెజార్టీ ఉన్నప్పటికీ అప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఇతర పార్టీల నేతలను చేర్చుకుని.. వాటిని చీల్చడానికి బీఆర్ఎస్ కు ఏడేళ్లు పడితే.. కాంగ్రెస్ పార్టీకి 7 నెలలు కూడా పట్టలేదని అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన తర్వాత కూడా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రాలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ జీరో కావడం ఖాయమని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్ అంటే ఏంటో నిన్నటివరకూ గుర్తు రాలేదా.? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అభివృద్ధికి నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. 2009లో అధ్యక్ష పీఠం కోసం జరిగిన కొట్లాట ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ లో రిపీట్ అవుతోందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 16 సీట్లు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కు 90 అసెంబ్లీ సీట్లు ఉన్నప్పుడే లోక్ సభ ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కు పరిమితమైందని.. ఇప్పుడు ఎన్నికల్లో 12 సీట్లు గెలుస్తామని ఆ పార్టీ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు.

# ఏసీబీ వలలో.. హెచ్ఎండీఏ అవినీతి తిమింగలం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అవినీతి నిరోధకశాఖ వలలో మరో భారీ తిమింగలం చిక్కింది. హెచ్ఎండీఏ పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ శివబాలకృష్ణ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు ఏసీబీ గుర్తించింది. ప్రస్తుతం ఆయన మెట్రో రైల్ ప్లానింగ్ అధికారి, రెరాలో కార్యదర్శిగానూ కొనసాగుతున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచే ఏకకాలంలో 14 బృందాలు.. బాలకృష్ణ నివాసం, కార్యాలయాలు, బంధువుల ఇండ్లలో సోదాలు చేశాయి. ఇప్పటివరకు రూ.100 కోట్లకు పైగా స్థిర, చరాస్తులు గుర్తించారు. ఇంకా బ్యాంకు లాకర్లు తెరవాల్సి ఉంది. ఆయన హెచ్ఎండీఏ డైరెక్టర్ గా పనిచేసిన సమయంలో మణికొండ తదితర ప్రాంతాల్లో భారీ సంఖ్యలో హైరైజ్ బిల్డింగులకు అనుమతులు ఇచ్చారు. ఈ సమయంలో కోట్ల రూపాయల అవినీతి జరిగినట్టు ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో బాలకృష్ణ హవా బాగా నడిచిందని ఆఫీసు సిబ్బంది చెబుతున్నారు. ఆయనను ప్రసన్నం చేసుకుంటేనే పనులు జరిగేవని అంటున్నారు. ఆయన టీమ్ లో కొందరు టీపీవోలు పనిచేశారు. వారి ద్వారా అవినీతి జరిగినట్టు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలకూ పర్మిషన్లు ఇవ్వడం కోసం నగదుతోపాటు భూములను కూడా రాయించుకున్నట్టు తెలుస్తోంది.



ముఖ్యంగా చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ లో అవినీతి జరిగిందని సమాచారం. ఆయన సంతకం లేకుంటే నాలా కన్వర్షన్స్, రెసిడెన్షియల్ ఏరియా నుంచి కమర్షియల్ గా మార్చడం సాధ్యం కాదని, ఇందుకోసం అవినీతికి పాల్పడినట్టు సమాచారం. ఆ ఫైళ్లు, పేపర్లు బయటికి వస్తే తమ పరిస్థితి ఏమిటనే ఆందోళన ప్రస్తుతం విధుల్లో ఉన్న కొందరు అధికారుల్లో నెలకొంది. చాలా మంది టీపీవోలు ఆయనతో లావాదేవీలు జరిపారు. బాలకృష్ణతో సత్సంబంధాలున్న ఎంఏయూడీ, హెచ్ఎండీఏ, సీడీఎంఏ, డీటీసీపీ, జీహెచ్ఎంసీ అధికారులు ఫోన్లు స్విచాఫ్ చేసుకొని ఇండ్లకు పరుగులు తీశారు. డాక్యుమెంట్లను దాచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్థిక లావాదేవీలు సాగించిన వారంతా భయంతో వణికి పోతున్నారు. 111 జీవోపై గత ప్రభుత్వం వేసిన కమిటీలో ఆయన కొనసాగుతున్నారు.

**గుర్తించిన ఆస్తులు ఇవే..**

రూ.40లక్షల నగదు, రెండు కిలోల బంగారం, స్థిర, చరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, 60 ఖరీదైన చేతి గడియారాలు, 14 మొబైల్ ఫోన్లు, 10 ల్యాప్‌టాప్‌లు గుర్తించారు. మొత్తం రూ.100 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. బాలకృష్ణ నివాసంలో క్యాష్ కౌంటింగ్ యంత్రాలను సైతం అధికారులు గుర్తించారు. నాలుగు బ్యాంకు లాకర్లు సైతం గుర్తించినట్టు సమాచారం. తనిఖీలు గురువారం కూడా కొనసాగుతాయని అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏలో ఉన్నప్పటి నుంచే ఈ ఆస్తులన్నీ కూడబెట్టినట్టు ఏసీబీ దర్యాప్తులో తేలింది. బ్యాంకు లాకర్లు, బంధువుల ఇళ్లలో సోదాలు ముగిస్తే మరికొన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ నేతల అండదండలతో రూ.కోట్లు కూడబెట్టినట్టు వచ్చిన సమాచారం ఆధారంగా ఏకకాలంలో ఏసీబీ సోదాలు కొనసాగిస్తోంది.

**మున్సిపల్ మంత్రి మెడకు చుట్టుకుంటుందా?**

బాలకృష్ణ అవినీతి బండారం బయటపడితే ఆ శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు ఏమైనా ఇబ్బంది కలుగుతుందా..? ఆయనపైనా విచారణ జరుగుతుందా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా భూ దందాలో కీలకంగా వ్యవహరించిన బాలకృష్ణ నివాసంపై ఏసీబీ దాడులు ఇటు హెచ్ఎండీఏ అటు ఎంఏయూడీలోని అధికారులను బెంబేలెత్తిస్తున్నాయి.

## మిలిటెంట్ ఉద్యమాలతోనే ప్రభుత్వాలు దిగొస్తయ్

- ఎంపీ, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



మిలిటెంట్ ఉద్యమం ద్వారానే ప్రభుత్వాలు దిగి వస్తాయని, ఆ దిశగా బీసీ డిమాండ్లపై పోరాటానికి సిద్ధం కావాలని ఎంపీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీల పలు డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వచ్చే నెల 5, 6 తేదీల్లో 'ఛలో ఢిల్లీ' కి బీసీలు భారీ సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ సమస్యలపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సభలో ఆర్. కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంత రావుతో పాటు పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీలు ఓటు విలువ తెలుసుకోవాలని, ఓటంటే తెల్లకాగితం, కంప్యూటర్ బటన్ కాదన్నారు. ఓటంటే ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి పదవులని ఆర్ కృష్ణయ్య చెప్పారు. కులాలకు, మతాలకు ఓట్లు వేసే రోజులు పోవాలని మన భవిష్యత్, మన పిల్లల భవిష్యత్ వేసే ఓటుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. తనకు గతంలో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చినా.. తమ పార్టీలోని అగ్రనాయకులు అడ్డుకున్నారని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఎన్నాళ్లు అగ్రకులాలు ముఖ్యమంత్రులు అవుతారని భవిష్యత్‌లోనైనా.. బీసీలు ముఖ్యమంత్రిని చేసేందుకు నేటి తరం యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపెల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.



## నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**నాచారం, విశాలభారతి:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీలో రూపాయలు 18 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను బుధవారం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల్ల దేవేందర్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సామాజిక భవనాలను ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని సూచించారు. విద్య వైద్యం విషయంలో మీకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్, నెహ్రూ నగర్ చెందిన బి ఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

- బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్
- ఎన్ఎస్‌కెకె హైస్కూల్ లో విద్యార్థులకు, డ్రైవర్లకు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత సమస్యలపై అవగాహన సదస్సు.

**కూకట్ పల్లి,విశాలభారతి:** వాహనదారులు, పాదాచారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, తద్వారా మన గమ్యస్థానాలకు సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్ అన్నారు. స్టేషన్ పరిధిలోని ఫిరోజ్ గూడలోని ఎన్ఎస్‌కేకే హైస్కూల్ లో విద్యార్థులకు, డ్రైవర్లకు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత సమస్యలపై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం సమన్వయంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత, జీబ్రా క్రాసింగ్‌ల ప్రాముఖ్యత, స్టాప్ లైన్లలో వాహనాలను ఆపడం, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ డ్రైవింగ్ వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు.

మరియు ఇతర భద్రతా నియమాలు, సైబరాబాద్ అత్యుత్తమ శాంతిభద్రతలు, ట్రాఫిక్ పరిస్థితులతో గ్లోబల్ స్టాండర్డ్ సిటీగా ఈ ఇమేజ్ కి అనుగుణంగా జీవించడానికి మనం తగినంత బాధ్యత వహించాలని ఆయన కోరారు. పిల్లలే భారతదేశ భవిష్యత్తని, సమాజం ఎదుగుదలకు బాధ్యతగా భావించాలని సూచించారు. పిల్లలు కష్టపడి పనిచేయాలి, కొత్త మైలురాళ్లను చేరుకోవాలని, ప్రతి పౌరుడు ఒక పోలీసు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులను అనుసరించాలని పట్టుబట్టాలని, ద్విచక్రవాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం, కారు నడుపుతున్నప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవటం, ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించడం వంటి ట్రాఫిక్ నిభందలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఇన్‌స్పెక్టర్ సురేష్‌కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు, క్లీనర్లు పాఠశాల యాజమాన్యం తరపున ప్రిన్సిపాల్ ఎం. సునీత బాలానగర్ ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



## భోదనేతర ఉద్యోగుల క్రీడలకు అనూహ్య స్పందన

**సికింద్రాబాద్, విశాలభారతి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నుండి ఓయూలో గ్రౌండ్ మూడు భోదనేతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ క్రీడలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మంగళవారం ఇటు క్రికెట్, వాలీబాల్ క్రీడాకారులను ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మి నారాయణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రో.వి.సత్యనారాయణ, ఓయూ ఎన్ జి ఓ ఎస్ అధ్యక్షుడు బియాని జ్ఞానేశ్వర్ లు టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రోత్సాహించారు. నాయకుడు బియ్యాన్ని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓయూలో పనిచేస్తున్న ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించారు. మహిళ ,పురుష ఉద్యోగులకు వేరుగా వేరుగా క్రికెట్, షటిల్, క్యారమ్స్, టెన్నికాయిట్, వాలీబాల్ పోటీలు ఓయూలో సైన్స్, టెక్నాలజీ కాలేజ్ లాలో నిర్వహించారు. మహిళలకు రాంగోలి, త్రో బాల్, పురుషులకు వాలీబాల్ ,క్యారమ్స్ నిర్వహించారు. పలు క్రీడలు సెమీఫైనల్ కు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు రవి, నాగరాజ రావు, విజయ్ కుమార్, శివ శంకర్, అక్బర్ బేగ్ ,భూమయ్య, శంకర్ నాయక్, పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



## మాతాజీ నగర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, విశాల భారతి :** బేగంపేట డివిజన్ పరిధిలోని మాతాజీ నగర్ లో గత వారం రోజులుగా డ్రైనేజీ పొంగి పొర్లుతుండడంతో స్థానికంగా ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు బుదవారం బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి మాతాజీ నగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాతాజీ నగర్ లో డ్రైనేజీ పొంగిపొర్లడంతో సమస్యలు పరిశీలించి మాతాజీ నగర్ లోతట్టు ప్రాంతం కావడంవల్ల సనత్ నగర్ పై భాగంలో ఉండడం వలన పైనుండి వస్తున్న మురుగు నీరు క్రింది భాగంలో నిలిచిపోతుందని అదేవిధంగా డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ సగభాగం వరకు పైప్ లైన్ ఏర్పాటు చేశామని మిగిలిన భాగం నూతన పైపులను ఏర్పాటు చేసి సత్వరమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు , సురేష్ యాదవ్, రాజయ్య , స్థానికులు పాల్గొన్నారు.



## అవినీతి అధికారులను తొలగించాలి

**ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థుల నిరసన**

**సికింద్రాబాద్, విశాలభారతి:** అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించాలని బుధవారం ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎదుట విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు ఎల్ ఎస్ ఓ అధ్యక్షుడు అశోక్ నాయక్ ,సతీష్ గౌడ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా మాట్లాడుతూ. ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో కనీస వస్తువులు లేకుండా ప్రమాణాలు లేకుండా ప్రిన్సిపాల్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఓఎస్డి ఆదేశాల మేరకు ఇటీవల జరిగిన పార్ట్ టైం టీచర్స్ నోటిఫికేషన్ లో మెరిట్ లేకుండా మెరిట్ లిస్ట్ పెట్టకుండా ఎంపిక చేయటం ఎంతవరకు సమంజసం కాదనన్నారు. అర్హులైన అన్ని నిబంధనలకు కలిగి ఉన్న అసలైన విద్యార్థులకు అన్యాయం చేసి తాము అనుకున్న వారికి పెద్దపేట వెయ్యటం హాస్యస్పదమన్నారు. ఈ విషయమైనా వీసీ స్పందించాలన్నారు. మరొకవైపు ఉదయం పూట ప్రాక్టికల్ లేకుండా కళాశాలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక మంది విద్యార్థులు క్రీడలు పైన మక్కుతో ఓయుకు వస్తే ఇక్కడ కనీసం సౌకర్యాలు లేకపోగా సదుపాయాలు లేక పోవడంపై అశోక్ నాయక్ ,సతీష్ గౌడ్ ఆరోపించారు. ఓయూ పరిధిలో ఉన్న 700 కళాశాల నుండి స్పోర్ట్స్ ఫీజును ప్రతి సంవత్సరం విద్యార్థి నీ విద్యార్థులు చెల్లిస్తారని ఇప్పటివరకు ఒక్క సంవత్సరానికి నాలుగు కోట్ల మేరకు ఈ పండు వచ్చిందని అలా వచ్చిన నాలుగు కోట్లు అభివృద్ధికి అభ్యున్నతికి వినియోగించకుండా వీసీ గత మూడు సంవత్సరాల నుంచి ఇవ్వకుండా కాలయాపన బాధాకరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల అభ్యున్నతికి నిధులు ఇచ్చి ఈ కళాశాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. మాకు ఓయూ అధికారులపై నమ్మకం లేదని గతంలో ఎన్నోసార్లు మొరపెట్టుకున్నామని విద్యార్థులు కన్నీరు మున్నిరయ్యారు. వెంటనే ఐయుటి సెక్రటరీ ప్రొఫెసర్ సత్యనారాయణని ఆ పదవుల నుంచి తొలగించాలని రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని అప్పటివరకు మా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజ్ గౌడ్ అధికార ప్రతినిధి జక్కుల వెంకటేష్ యాదవ్ , గణేష్ నాయక్, ప్రసాద్ ,సురేష్, హరీష్ ,గోపి ,ప్రవీణ్ రెడ్డి విద్యార్దులు పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**



**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము ప్రధాన రహదారిపై ఏర్పడిన మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నట్లు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి సమస్యను పరిశీలించారు. గత కొద్ది రోజులుగా బంధం కొమ్ము నుండి వస్తున్న మురుగునీరు ప్రధాన రహదారిపై చేరుతుండడం మూలంగా తీవ్ర దుర్వాసన వెలువడుతోంది. ఈ నేపథ్యంలో బంధం కొమ్ము నుండి వచ్చే మురికి నీటిని చందానగర్ ప్రధాన కాలువకు అనుసంధానం చేయడం మూలంగా సమస్యను పరిష్కరించవచ్చని చైర్మన్ టిపిఆర్ ఎమ్మెల్యే గాంధీకి సూచించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ బిజిలి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గాన్ని సన్మానించి కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణి నగర్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన వసంత రావు బుదవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, నూతన ప్రధానకార్యదర్శి చంద్రపాల్, మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య మహిళలకు అరుదైన గౌరవం

- రిపబ్లిక్ వేడుకలకు స్వీపర్, మొబైల్ టాయిలెట్ నిర్వాహకురాలు
- తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా జీహెచ్ఎంసీ ఎంపిక

**విశాలభారతి,హైదరాబాద్:**

75వ గణతంత్ర దినోత్సవం కోసం యావత్ భారత్ సిద్ధమైంది. మరో రెండు రోజుల్లో ఎర్రకోటపై మువ్వన్నెల జెండా రెపరెప లాడనుంది. ఈ సారి 1500 మంది రైతులు వేడుకలకు హాజరవుతారు. ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వస్తున్నారు. ఎప్పటిలాగే శకటాల ప్రదర్శన, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వస్తున్నారు. నుంచి ఇద్దరు మహిళలు రిపబ్లిక్ డే వేడుకలకు అటెండ్ అవుతారు. వారిలో ఒకరు స్వీపర్ నారాయణమ్మ కాగా మరొకరు మొబైల్ షీ టాయిలెట్ నిర్వాహకురాలు నాగలక్ష్మి. వీరిద్దరిని రిపబ్లిక్ డే వేడుకల కోసం జీహెచ్ఎంసీ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా ఢిల్లీ పంపించారు.



## అంజయ్య యాదవ్‌కు ఘన స్వాగతం

**వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు**

**విశాలభారతి, కొత్తూరు:** షాద్నగర్ మాజీ శాసన సభ్యులు అంజయ్య యాదవ్ కు కొత్తూరు మండల పర్యటనలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని మల్లాపూర్ తాండ, మక్తగూడ, తీగాపూర్, పెంజర్ల, కొడిచెర్ల, ఎస్ బి పల్లి, సిద్ధాపూర్ గ్రామాలలో విస్తృత పర్యటన చేపట్టి కార్యకర్తలతో మాట్లాడారు . పర్యటనలో భాగంగా ఎస్బి పల్లి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, కొత్తూరు మండేల్ పార్టీ అధ్యక్షుడు మండే కృష్ణ,కోడిచర్ల ఎంపీటీసీ రవీందర్ రెడ్డి పాటు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి
- రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



**సూర్యాపేట, విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గల కిరాణం మర్చంట్ భవనంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి ప్రతి సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికీ సొంత ఇండ్లు లేక అధ్యయనల్లో కాలం గడుపుతున్న జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారన్నారు.అన్ని ప్రభుత్వాలు జర్నలిస్టులను వాడుకొని వదిలేసేవి గానే ఉన్నాయి జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచన చేసే ప్రభుత్వాలు కనిపించట్లేదు అన్నారు. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఉచిత హెల్త్ కార్డులు ఇంటి స్థలాలు లేదా ప్రత్యేక ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ గుర్తింపు కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గట్టిగుండ్ల రాము,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొరివి సతీష్ యాదవ్,ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి,సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగబాబు, సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు బరి గల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతో పనిచేయాలి

- మహిళా సంభంద కేసుల్లో అలసత్వం ఉండొద్దు
- సిబ్బందికి ఆదేశాలు చేసిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**సూర్యాపేట, విశాలభారతి:** పనిలో నైపుణ్యం ఉండాలని, టీమ్ గా పని చేయాలని, మహిళా సంభంద కేసుల్లో అలసత్వం ఉండొద్దని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ రాహుల్ హెగ్డే అదనపు ఎస్పి నాగేశ్వ రావు తో కలిసి పోలీసు అదికారుల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. గత నెలలో జరిగిన కేసుల నమోదు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, కోర్టు విధులు, కేసుల్లో శిక్షల అమలు, క్వాలిటి ఆఫ్ ఇన్వెస్టిగేషన్, సీసీటీఎన్ ఎస్, అన్‌లైన్ అప్లోడ్, ఈ పెట్టి కేసులు, ఈ చలాన్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ అప్డేట్ లాంటి అమశాలపై చర్చించి సూచనలు చేయడం జరిగినది. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి అని ఎస్ ఐ లకు, సీఐ లకు తెలిపినారు. డీఎస్పీ లు నిత్యం పర్యవేక్షణ చేయాలని అన్నారు. మహిళా సంభందిత కేసుల్లో ముఖ్యంగా మిస్సింగ్ కేసుల్లో అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలని, మహిళా బాదితులకు త్వరితగతిన న్యాయం జరగి, నేరస్తులకు శిక్షలు పడితే మహిళలపై జరిగే దాడులు, నేరాలు తగ్గుతాయి అని అన్నారు, మహిళలకు బారోసా రక్షణ పెరుగుతుంది అని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రణాళిక ప్రకారం పని చేయాలి అని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పనిలో నైపుణ్యం సాధించాలని, అందరూ ఒక టీమ్ గా పని చేసి లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. పోలీసు పని విభాగాలను, పిటిషన్ మేజ్మెంట్ సిస్టం ను సమర్థవంతంగా నిర్వర్తించాలి, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరినారు.ఈ కార్యక్రమం నందు డీఎస్పీ లు నాగభూషణం, ప్రకాష్, డీసీ ఆర్బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు రాజేష్, మహేష్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ నాగార్జున, సీఐ లు శివ శంకర్, రాజశేఖర్, మురారి, రాము, వీర రాఘవులు, ఎస్ ఐ లు సిబ్బంది ఉన్నారు.



# గొర్రెలు పంపిణీ చేయాలి

- గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి
- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి

సూర్యాపేట, విశాలభారతి: రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల కోసం డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు వెంటనే గొర్రెల పంపిణీ చేయాలని,గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
బుధవారం జీఎంపీఎస్ జిల్లా కమిటీ సమావేశం సూర్యాపేట లోని వృత్తిదారుల కార్యాలయంలో కోడి ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి మాట్లాడుతూ డీడీలు చెల్లించిన గొల్ల కురుమలు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనభై వేల మంది ఉండగా సూర్యాపేట జిల్లాలో 342 మంది ఉన్నారని తెలిపారు. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 342 మంది ఒక్కొక్కరు ₹ 43,750 రూపాయల చొప్పున 1,49,62,500 రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమచేసి గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం డీడీలు చెల్లించిన గొల్ల కురుమలందరికీ రైతుబంధు మాదిరిగానే గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వేల్పుల వెంకన్న సంగం నాయకులు, బొల్లం లింగయ్య ఎడ్ల కృష్ణయ్య మల్లేష్, గుండెబోయిన స్వామి పాల్గొన్నారు.




# జీఓ నెం 55 ను తక్షణమే రద్దు చేయాలి

- యూనివర్సిటీలలోని భూముల జోలికొస్తే ఊరుకోం
- నూతన హైకోర్టు నిర్మాణానికి ఇతర ప్రభుత్వ భూములు కేటాయించాలి
- ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్ట్

**సూర్యాపేట, విశాలభారతి :** జీవో నెంబర్ 55 ను తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ,హార్టికల్చర్ యూనివర్సిటీలలో 100 ఎకరాల భూమిని నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 55 ను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు.బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. నిరసన కార్యక్రమం కు వెళ్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, బానోత్ వినోద్ కుమార్ లను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీలలోని భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం ద్వారా యూనివర్సిటీలో జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, అక్కడి అనేక అంతరించే పక్షి జాతులు, జంతు జాతులు, మొక్కలు ఉన్నాయనీ ఆయా జీవాజాలం మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకం కానుందని అన్నారు. వ్యవసాయ యూనివర్సిటీలో పశుసంవర్ధక, ఉద్యాన, వ్యవసాయ,పట్టు పరిశ్రమ రంగాలలో పరిశోధనలు జరుగుతున్నాయనీ, బయోడైవర్సిటీ ప్లాంట్ కొనసాగుతుందనీ, అటువంటి భూమిని ఇతర కట్టడాలకు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. వ్యవసాయ కళాశాల భూములను ప్రభుత్వం లాగేసుకుంటే భవిష్యత్తులో వ్యవసాయ, హార్టికల్చర్ విద్యార్థులు పరిశోధనలు ఎక్కడ చేయాలని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టుపక్కల వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్నాయని వాటిని లాక్కొని హైకోర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు. హైకోర్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయంగా ఇతర ప్రభుత్వ భూములు కేటాయించాలని కోరారు.



# ఛలో ఢిల్లీ ని విజయవంతం చేయాలి

పోలేబోయిన కిరణ్

**సూర్యాపేట, విశాలభారతి:** మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం 2020 ఉపసంహరించుకోవలని పిడిఎసుయూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో జరిగే మహాధర్నా ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అడ్డు అదుపు లేని విద్య వ్యాపారీకరణ, విద్యా ప్రైవేటీకరణ,విద్యా కార్పోరేటికరణని, కషాయికరణను అమలు చేయడం మోడీ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో పిడిఎసు యూ జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, ఎస్. కె రహీం, అర్.సంపత్, డి. శివ, కే.బాను,బీ.శివ, సంతోష్, చరణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడోత్సవాలు ప్రారంభం

ఓయూ జేఏసీ నాయకులు ఇప్ప పృథ్వి రెడ్డి

**దేవరుప్పుల విశాలభారతి:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో ఆటల పోటీలను ప్రారంభించిన ఓయూ జేఏసి నాయకులు, మండల కాంగ్రెస్ నాయకుడు ఇప్ప.పృథ్వి రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు విజ్ఞానంలో ఒక భాగంగా ఆటలను ఉద్దేశించి అవగాహన కల్పించి, నేర్పించడం వారి ఎదుగుదలకు, ఆరోగ్యానికి, ఎంతో మేలును కలిగించిన వారు అయితారు,అని అన్నారు. అనంతరం వాలిబాల్ ప్లేయర్స్ తో పరిచయ కార్యక్రమాన్ని చేసుకొని ఆటలను ప్రారంభించారు.



# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని పాఠశాల, కళాశాలలో విద్యానభ్యసిస్తున్న 65 మంది విద్యార్థులకు 8,9,10,ఇంటర్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు,రక్త పరీక్షలను నిర్వహించారు . కార్యక్రమంలో ఆర్బిఎస్కే ప్రముఖ వైద్యులు రజినీకాంత్,సిబ్బంది.



# బంగారు పతకం సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు

అభినందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్

**భద్రాచలం .విశాలభారతి:** ముంబైలో డిసెంబర్ 20 నుంచి 24 వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన గాలి రామ్మోహన్ రావు( ఐటిసి రిటైర్డ్ ఎంప్లాయి ) అనే క్రీడాకారుడు బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నాడు ఈ క్రీడాకారుడు గతంలో కూడా జాతీయస్థాయిలో నాలుగు బంగారు పథకాలను సాధించడం జరిగింది. ఈ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి ఉండటం గర్వించదగ్గ విషయమని ఆమె కొనియాడారు జరగబోయే ఇంటర్నేషనల్ పోటీల్లో కూడా రాణించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతమైనటువంటి మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు క్రీడా పరంగా పేరు తీసుకు వస్తున్నటువంటి సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డిని అభినందించారు. రామ్మోహన్ రావు మరిన్ని పథకాలు సాధించాలని ఆమె కోరారు



# ఆడపిల్లలను పుట్టనిద్దాం

ఎంపీపీ మూడవత్ పార్వతి కొండా నాయక్

**మఠంపల్లి, విశాలభారతి :** మండలంలోని బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఎంపీపీ మూడవత్ పార్వతి కొండ నాయక్ , మరియు ఎం.ఈ.ఓ ఛత్రు నాయక్, ఎంపీడీవో జానకి రాములుతో కలిసి జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 24వ తారీఖున జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుందం.ప్రధానంగా దేశంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలపై మాట్లాడటం, ఆడపిల్లల హక్కులపై అవగాహన కల్పించడం, బాలిక విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ప్రాముఖ్యత గురించి చర్చించడం, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం లాంటి ప్రధాన లక్ష్యాలుగా జాతీయ బాలిక దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మన దేశంలో తొలిసారిగా జాతీయ బాలిక దినోత్సవం జనవరి 24 2008న జరుపుకున్నారు. జనవరి 24 1966న ఇందిరాగాంధీ భారత దేశ తొలి మహిళా ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆడ పిల్లల్ని పుట్టనిద్దాం బతకనిద్దాం..ఎదగనిద్దాం చదవనిద్దాం. ఇదే ప్రతి పౌరుడిని పౌరుడిని నినాదం కావాలి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, డాక్టర్లు సుధాకర్, నాగేందర్, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

డాక్టర్ కలీమ్

**కోదాడ, విశాలభారతి** : కోదాడ ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని వసతులు ఎలా ఉన్నాయి అని క్షేత్రస్థాయిలో తెలుసుకోనుటకు, అమలు తీరును తెలుసుకోనుటకు కాయకల్ప టీం హైదరాబాద్ బార్కస్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కలీమ్, అమీర్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రం కోదాడను బుధవారం సందర్శించినారు. ఆ అసుపత్రిలో వివిధ విభాగాలు ఆపరేషన్ థియేటర్, ఎక్సరే, హాస్పిటల్ పరిసరాల పరిశుభ్రత, మార్చురీ గది నిర్వహణ, ల్యాబ్ పనితీరును అడిగి తెలుసుకోని పరిశీలించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథను హాస్పిటల్ యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ కలీమ్ మాట్లాడుతూ కోదాడ ప్రభుత్వ హాస్పిటల్ పరిసరాల పరిశుభ్రత ఎంతో చక్కగా ఉందని తెలిపారు. హాస్పిటల్ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే రోగుల యొక్క ఆరోగ్యం అంత తొందరగా తగ్గుతాదని ఆయన అన్నారు. హాస్పటల్ పరిసరాలలో గ్రీనరీ చక్కగా ఉందని అన్నారు. ల్యాబ్ పనితీరు థియేటర్ వసతులు ఎక్స్ రే పనితీరు, మార్చురీ గది నిర్వహణ చాలా చక్కగా ఉన్నాయని అన్నారు. హాస్పిటల్ లో అన్ని వసతులు చక్కగా నిర్వహిస్తున హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ దశరథను అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, డిసిహెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, హాస్పిటల్ డాక్టర్ లు కే సురేష్, నరసింహ, మమత, లక్ష్మణ్, హెడ్ సిస్టర్ మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ స్రవంతి, యూడిసి సతీష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రూ.40 లక్షల విలువైన గంజాయి పట్టివేత

**నెల్లికుదురు,విశాలభారతి:** మండలంలోని బంజారా స్టేజి సమీపంలో తొర్రూర్ ఎక్సైజ్ పోలీసులు సోదాల నిర్వహించారు. ఈ క్రమంలో మంగళవారం గంజాయి తరలిస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు అధిక వేగంతో వెళ్లడంతో అనుమానం వచ్చి కారును పోలీసులు చేజింగ్ చేసుకుంటూ వెళ్లారు. షిఫ్ట్ డిజైర్ కారు పల్టీ కొట్టడంతో చేజింగ్ చేసిన పట్టుకున్న అనంతరం బాటసారుల సహాయంతో కారును మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ఎక్సైజ్ స్పెషల్ స్కార్డ్ పోలీసులు తీసుకువచ్చారు. వరంగల్ ఎక్స్చేంజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేంద్రరావు సమక్షంలో తొర్రూరులో ఎక్స్చేంజ్ ఆఫీస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారును అదుపులోకి తీసుకొని దానిని నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుపుతూ అందులో సోదాలు నిర్వహించగా అదుపుతప్పి బోల్తా కొట్టిన కారు కుంచాల జయచంద్ర గా గుర్తించి ఆంధ్రప్రదేశ్ లోని రంపచోడవరం నుంచి వస్తుండగా పట్టుబడినట్లు కారులో తరలిస్తున్న సుమారు 40 లక్షల రూపాయల విలువ చేసే 200 కిలోల ఎండు గంజాయి తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన, ప్రోత్సహించిన ఎంతటి ఎవరైనా శిక్ష తప్పదు అన్నారు. కార్యక్రమంలో మహాభారత్ పోలీస్ ఎక్స్చేంజ్ అధికారులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

**దేవరుప్పుల విశాలభారతి:** కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఓడపల్లి అంజయ్య మనువడి జన్మదిన వేడుక లింగాల ఘనపురం మండలం, వడ్డిచర్ల గ్రామంలో ఉన్న ఎంఎస్ఆర్ గార్డెన్ లో జరుగగా ఆ వేడుకకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్, నాయకుడు మాసంపల్లి మహేందర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య,ఫతేపురం శేఖర్, యూత్ నాయకులు కొంగరి ఉమేష్,చింత నిఖిల్,చింత శ్రీకాంత్,దేవరుప్పుల టౌన్ సోషల్ మీడియా రెడ్డి రాజుల ఎల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**రామన్నపేట, విశాలభారతి:** పట్టణ కేంద్రంలో నిఖిల్ స్వామి ఇంటి వద్ద శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ఆ భగవంతుని దీవెనలు రామన్నపేట పట్టణ ప్రజలపై ఉండాలని అందరికీ మంచి జరగాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు గొరిగి నరసింహ, వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్, పట్టణ అధ్యక్షకార్యదర్శులు పోతరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికలు సిద్ధం చేయాలి

**సూర్యాపేట ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూర్యాపేట ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో జీపీడీపీ పై నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం నకు ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు.ఇట్టి సమావేశంలో జడ్పీటీసి జీడి బిక్షం , వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు , మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష , ఎంపిడిఓ బొడ్ల శ్రీనివాసరావు, తహసీల్దార్, సర్పంచ్ లు,ఎం పి టీ సి లు, మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, హాజరుఅయినారు. అన్ని శాఖల సహకారం తో గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్ 9 తీమ్ లలో ప్రతి గ్రామ పంచాయతీ 2 తీమ్స్ ఎంపిక చేసుకొని ప్రణాళిక మండల సమావేశంలో ఆమోదం పొందడం జరిగింది.




# మహిళలు సాధికారత సాధించాలి

**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని వనిపాకల గ్రామంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం ఎదగనిద్దామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో కొనసాగాలని మహిళలు సాధికారత సాధించాలని మహిళలు సమాజం లో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. మనకు వారసత్వంగా వచ్చిన పితృస్వామిక భావజాలం మూలంగా ఆడపిల్లలు, మహిళలు తీవ్రమైన వివక్షకు గురికబడుతున్నారని ఇది మన సమాజనికి మన బిడ్డల భవిష్యత్ కు ఎంత మాత్రం మంచిది కాదన్నారు .ఈ కార్యక్రమంలో డా.శివాణి, మేడి నర్సింహా, మాజీ సర్పంచ్ మల్లేష్, అంగన్వాడీ టీచర్లు మేడి జానకమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.



# చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**జఫర్ గడ్, విశాల భారతి :** మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన పి.నగేష్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యం సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా బుధవారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబ సభ్యులకు రూ.1.లక్ష ఎల్వోసి చెక్కును అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటికాయల అశోక్,పిఏసిఎస్ చైర్మన్ తీగాల కరుణాకర్ రావు,సర్పంచ్లు జైపాల్ రెడ్డి, మండల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా బిఎస్పీ శ్రేణులు పనిచేయాలి

**బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్**

**మహబూబాబాద్, విశాలభారతి :** పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా బిఎస్పీ శ్రేణులు పని చేయాలని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ ఈస్ట్ జోన్ ఇంచార్జ్ కందికంటి విజయ్ కుమార్ అన్నారు. ఈ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బిఎస్పీ పార్లమెంట్ కార్యలయంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగ హాజరై ఆయన మాట్లాడుతూ గతం నుండి కాంగ్రెస్, బిఆరెస్ నుండి గెలిచిన అభ్యర్థులు కేవలం మనువాద సిద్ధాంతంతో వారి పార్టీ నాయకులు చెప్పిన మాటలు వింటూ ప్రజలను పట్టించుకోవడం లేదని అన్నారు. మహబూబాబాద్ గిరిజన జిల్లా అయినప్పటికీ గిరిజనుల భూములు గుంజుకున్న పాపం గత ప్రభుత్వాలకు వుందని ఆరోపించారు. గిరిజనుల పైన దాడులు జరిగినా, మర్డర్లు జరిగినా కూడా ఇక్కడ వున్న ఎంపి, ఎమ్మెల్యేలు స్పందన లేదని అన్నారు. పూలే డా అంబెడ్కర్ సిద్ధాంతం మానవత్వం తో కూడిన బిఎస్పీ కి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ముందుగా మహాత్మ పూలే డా అంబెడ్కర్ మాన్యవార్ కాన్షిరాం గార్ల చిత్ర పటాలకు పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, ఈస్ట్ జోన్ ఇంచార్జ్ దార్ల శివరాజ్, ప్రత్యేక అతిధి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఇజంపెల్లి ఉపేందర్ జిల్లా ఇంచార్జ్ లు దార ప్రసాద్ రావు, ఎల్ విజయ్ కాంత్,కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ లు తడికెలా శివకుమార్, నల్లగాట్ల రఘు, అధ్యక్షులు నడిపింటి మధు తదితరులు పాల్గొన్నారు.







# నందిపేట్ లో గంజాయి పట్టివేత

**మూడున్నర కిలోల గంజాయిని పట్టుకున్న పోలీసులు**



**ఆర్మూర్, విశాల భారతి:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల కేంద్రంలోని వివేకా నంద చౌరస్తా వద్ద ఆర్మూర్ రూరల్ పోలీసులు 3.50 కిలోల గంజాయిని బుధవారం పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. నందిపేట్ వివేకానంద చౌరస్తా గుండా గంజాయిని తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు ఆర్మూర్ రూరల్ పోలీసులు సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై రాహుల్ లు గంజాయిని, తరలిస్తున్న నిజామాబాద్ నగరంలోని గౌతమ్ నగర్ కు చెందిన జిలకర ప్రసాద్, విద్య సాగర్ లను పట్టుకొని గంజాయిని సీజ్ చేశారు.



# మల్లు రవిని కలిసిన కల్వకుర్తి నాయకులు

**కల్వకుర్తి, విశాల భారతి:** ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఎన్నికైన మల్లురవిని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని కలిసి సన్మానించారు. కలిసిన వారిలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దాండ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, షానవాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, నాయకులు వర్కల భాస్కర్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, రమేష్ నాయక్, జక్కుల జంగయ్య యాదవ్, తదితరులు ఉన్నారు.



# డెడ్ బాడి ప్రిజర్ ను అందించిన భజరంగ్ యూత్ సభ్యులు

**ఆర్మూర్, విశాల భారతి:** నాళేశ్వర్ గ్రామంలో ఎవరైనా చనిపోతే ఒకరోజు ఉంచాడానికి డేడ్ బాడి ప్రిజర్ అందుబాటులో లేకపోవడంతో నాళేశ్వర్ గ్రామానికి చేందిన భజరంగ్ యూత్ సభ్యులు ముందుకు వచ్చి గ్రామాబివృద్ధి కమిటి సభ్యులకు బుధవారం ప్రిజర్ ను అందించారు. ఈ సందర్భంగా సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు మట్లాడుతూ.. నాళేశ్వర్ గ్రామంలో గత 14 సంవత్సరాల క్రితం భజరంగ్ యూత్ కమిటిని ఎర్పాటు చేసుకోవడం జరిగింది. యూత్ ఆద్వర్యంలో గతంలో కొన్ని సేవలు ఎలాంటి స్వలాభం లేకుండా ఈ సమాజంలో మానవత్వం కోసం మనతో తోచిన కాడికి మనవంతు సేవాను ఆందించడంలో ఉన్న తృప్తి ఎందులో ఉండాదు అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దృగసరిన్, ఉప సర్పంచ్ బాగజి లక్ష్మణ్, బెల్లల్ నర్సింగ్ రావు, గిరి నాథ్,ప్రవీణ్,సురేష్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు హరీష్, నరేష్, చిన్న రెడ్డి, సాయి రెడ్డి, సంజీవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వైద్యారోగ్యశాఖలోని సమస్యలపై ఫిర్యాదు

**కల్వకుర్తి, విశాల భారతి:** జిల్లా వైద్యారోగ్యశాఖలోని పలు అంశాలపై బుధవారం సెక్రటేరియట్లో వైద్యారోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లినట్లు యూత్ కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు అనిల్ గౌడ్ ఒకప్రకటనలో తెలిపారు. అయిన వైద్య శాఖ అధికారులు నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహిరిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కల్వకుర్తిలో కొంతమంది డాక్టర్ లు లాంగ్ స్టాండింగ్ లో ఉద్యోగం చేస్తున్నారని గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో వారి బదిలీలు జరగలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతి గౌడ్, ఆమనగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అండేకర్ రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ తాలుకా కార్యదర్శి జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ తాలుకా కార్యదర్శి ఇమ్రాన్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ లు పాల్గొన్నారు.





# విద్యతోనే బాలికలకు మంచి భవిష్యత్తు

**అంగన్వాడి సూపర్వైజర్స్ జ్యోతి,భవాని**

**శాలిగౌరారం,విశాలభారతి:** మండల కేంద్రంలోని జాతీయ బాలికల దినోత్సవాన్ని జే ఎం జే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బుధవారం బాల్య వివాహాల గురించి ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ జ్యోతి, భవానిలు మాట్లాడుతూ విద్య ద్వారానే బాలికలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యా ద్వారానే సమాజం లోని అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. బాల్య వివాహల వలన బాలికలు తీవ్రంగా నష్ట పోతారని,బాల్య వివాహల నిర్మూలనకు ప్రతి ఒకరు కృషి చేయాలని సూచించారు. అనంతరం వ్యాస రచన పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జే ఎం జే హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య, టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, బాలికలు పాల్గొన్నారు.

# ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, విశాల భారతి:** మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాండ్ల వీరయ్య ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సమకూర్చిన రూ. 3వేలు ఆర్థిక సహాయాన్ని భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ సర్పంచ్ పరుశరాములు, పాలెపు రాజేష్, శేఖర్, అంజి తదితరులు ఉన్నారు.





# ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు

**ఆర్మూర్, విశాల భారతి:** బుధవారం చిమ్రాజ్ పల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జగన్నాథ చారి పాల్గొని రైతులకు పాడి పెంపకం పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 47 పశువులలో గర్భ కోశ వ్యాధులకు చికిత్స 24 పశువులలో సాధారణ చికిత్సలు 38 దూడలను నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు డాక్టర్ మాజీద్ ,గ్రామ సర్పంచ్ తోట గణేష్ , ఎంపీటీసీ శ్రీనివాస్ , పాల కేంద్రం అధ్యక్షుడు గాంధీ, పశువైద్య సిబ్బంది సరళారాణి, విజయ , స్వప్న , సత్యం ,శ్యామల ,విజయలక్ష్మి, రాజేందర్ ,గోపాలమిత్రులు రాజేశ్వర్ ,రఫీ, శశి ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ కు భారతరత్న

**హర్షం వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం**

**కల్వకుర్తి, విశాల భారతి:** బీహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరి ఠాకూర్ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించడం హర్షనీయమని కల్వకుర్తి నాయీబ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో బుదవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెనకబడిన కులాల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులని జననాయక్ గా జనం పిలుచుకుంటారని, ఆయన కృషిని గుర్తిస్తూ శత జయంతి సందర్భంగా భారత రత్న అత్యున్నత బిరుదు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి ధన్యవాదాలు తెలిపారు. సోషలిస్టు భావాలతో ఈ దేశంలోని అణగారిన వర్గాల కోసం పనిచేసిన కర్పూరి ఠాకూర్ గొప్పతనం కృషిని గుర్తించడం సంతోషనీయమన్నారు. బీహార్‌లో 1.6 శాతం మాత్రమే జనాభా ఉన్న సామాజికవర్గంలో పుట్టినప్పటికీ రాష్ట్ర రాజకీయాలను శాసించిన జననాయక్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీసీ సబ్ ప్లాన్ రాజేందర్, నాగర్ కర్నూల్ జిల్లా కోశాధికారి శ్యామ్, కల్వకుర్తి నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మురళి, విజయ్ భాస్కర్, రవీందర్, జంగయ్య, శేఖర్, వెంకటయ్య, పర్వతాలు, సుభాష్, అశోక్, రమేష్ బాలస్వామి, కల్వకుర్తి నాయి బ్రాహ్మణ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




## సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం జరిగింది. గతంలో ఉన్న కార్యవర్గ గడువు ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా శెవ్వ అశోక్, ఉపాధ్యక్షుడుగా సందు దాస్, ప్రధాన కార్యదర్శిగా సందు మోహన్, క్యాషియర్ గా గగం నరేష్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ హామీలు నెరవేర్చాలి





**హామీలు నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాడుతాం**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అభివృద్ధి పనులను ప్రారంభించారు. జాగిర్యాలలో హెల్త్ సబ్ సెంటర్ రూ. 20 లక్షలతో, రూప్లా తండా గ్రామ పంచాయతీ భవనం రూ.20 లక్షలతో, దేవన్ పల్లి జీపి రూ.20 లక్షలతో, లింగపూర్ జీపీ రూ. 20 లక్షలతో, పల్లికొండ హెల్త్ సబ్ సెంటర్ రూ.12 లక్షలతో, పిప్రి హెల్త్ సబ్ సెంటర్ రూ.20 లక్షలతో, బడా భీంగల్ లో బస్ షెల్టర్ రూ.3 లక్షలతో నిర్మించిన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారంటీనీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసుకుని పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ,హెల్త్ సబ్ సెంటర్లను ప్రారంభించుకున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం వెంటనే సబ్ సెంటర్ లలో వైద్యులను నియమించాలని కోరారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తు చేస్తున్నామని చెప్పారు. అమలు చేయకపోతే ప్రజల పక్షాన ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు. ఎంపిపి ఆర్మూర్ మహేష్, జెడ్పిటిసి చౌట్ పల్లి రవి,మండల పార్టీ అధ్యక్షుడు నర్సయ్య,డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, సర్పంచ్ లు,ఎంపిటిసి లు,మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**పెసరు కుమారస్వామి ముదిరాజ్**



**సైదాపూర్, విశాల భారతి:** మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఎన్నికలకు సన్నద్ధం కావాలని వెన్నంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా ప్రధానకార్యదర్శి పెసరు కుమారస్వామి ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటన లో తెలియచేశారు. గత డిసెంబర్ 21న జిల్లా సంఘం రిజిస్ట్రేషన్ కోసం తాత్కాలిక కమిటీ ఎన్నుకొని జిల్లా సంఘం రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. కావున పర్మినెంట్ (అయిదు సంవత్సరాల) ఎన్నికల కోసం జిల్లాలోని 188 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు జిల్లా సంఘంలో సభ్యత్వం పొందాలంటే ప్రతి సంఘం రూ.1500 ఫీజు ఫిబ్రవరి 15లోపు చెల్లించి సభ్యత్వం పొందాలని అన్నారు. లేని యెడల ఓటు హక్కు కోల్పోతారని అన్నారు. సంఘాల అధ్యక్షులు త్వరగా సభ్యత్వం పొంది ఎన్నికల కోసం సిద్ధం కావాలని అన్నారు.




## సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ సుశీల**

**కల్వకుర్తి, విశాల భారతి:** విద్యార్థినిలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని కల్వకుర్తి సబ్ రిజిస్టర్ సుశీల అన్నారు. జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా సావిత్రిబాయి పూలే ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలికలు అన్ని రంగాల్లో వెనకబడకుండా ధైర్యంగా ముందుకు సాగితేనే ఏ లక్ష్యమైన సాధించవచ్చని దానికి నేనే ఉదాహరణ అని ఆమె చెప్పారు. బాలురు కూడా తమతమ కుటుంబంలో, గ్రామంలో పరిసరాలలో ఉన్న బాలికలకు తమ తోడ్పాటు అందించి వారి ఉన్నతికి పాటు పడాలని సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజేందర్, ఆధ్యాపకులు ప్రవళిక, రహమత్, నవీన్, అమీర్, సిద్ధార్థ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జోరుగా ఎర్రమట్టి దందా..!

- అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు
- యథేచ్ఛగా రాత్రిపూట పనులు నిర్వహణ

**షాబాద్, విశాల భారతి:** ప్రభుత్వ భూముల్లో నుంచి అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్నారు. అనుమతులులేకుండా ఈ దందాను యథేచ్ఛగా కొందరు అక్రమార్కులు కొనసాగిస్తున్నారు. ఈ విషయంలో పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మైనింగ్ అనుమతులు లేకుండా ఎర్రమట్టిని రాత్రి వేళల్లో టిప్పర్లలో నింపుకొని అమ్ముకుంటున్నారు. దీంతో రూ.లక్షల్లో అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఈవిషయంలో రెవెన్యూ అధికారులు గానీ, పోలీసులుగానీ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. షాబాద్ మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో వారం రోజులుగా సర్వే నం 350 ప్రభుత్వ భూముల్లో నుంచి మట్టితవ్వకాలు జోరుగా సాగిస్తున్నారు. షాబాద్ మండలంలోని సోలీపేట్ గ్రామంలో ఎర్రమట్టి రవాణా అక్రమంగా సాగుతుంది. ఆయా గ్రామాల పరిధిలోని పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు మట్టిరవాణా జరుగుతున్నా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని స్థానికులు గ్రామస్తులు వాపోతున్నారు. ఈ దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈ విషయంలో కొందరు పోలీసులు మామూళ్లు తీసుకుని వదిలిపెడుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. ఈ విషయంపై ఉన్నతస్థాయి అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు, మండల అధికారులు వెంటనే స్పందించి ఎర్ర మట్టి అక్రమ రవాణాను అరికట్టాలని మండల ప్రజలు, స్థానికులు కోరుతున్నారు.



## నూతన గనుల ప్రారంభోత్సవానికి కృషి చేస్తా

**ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** మందమర్రి డివిజన్ లోని కేకే 6 గని, శ్రావణపల్లి ఓపెన్ కాస్ట్ ల ప్రారంభానికి కృషి చేస్తానని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ అన్నారు. బుధవారం కేకే ఓసిపి లో ఏర్పాటు చేసిన సమావేశంలో జనక్ ప్రసాద్ పాల్గొని ఐఎన్టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో ఐఎన్టియుసి ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా నెరవేరుస్తామని, కేకే ఓసిపి లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ సందర్భంగా కేకే ఓసిపి సెక్రటరీ సిఐటియు ఫిట్ సెక్రెటరీ మేడి రాయమల్లు తన పదవికి రాజీనామా చేసి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసిలో చేరారు. ఈ సందర్భంగా నూనె సాంబయ్య ఈపి ఆపరేటర్ ను ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని యాజమాన్యానికి అందజేసి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేకే ఓసిపీ పిట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కేకే ఓసిపి కార్మికులకు జనక్ ప్రసాద్, కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య ఐఎన్టియుసి మందమర్రి ఏరియా నాయకులకు, కేంద్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య, ఆర్కేపి వైస్ ప్రెసిడెంట్ తేజవాత్ రాంబాబు, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ మిట్ట సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కలిగి ఉండాలి

**షాబాద్ జెడ్పీటీసీ పట్నం ఆవినాన్రెడ్డి**

**షాబాద్, విశాల భారతి:** విద్యార్థులు చదువుతో పాటు సాంస్కతిక కార్యక్రమాల్లో మంచి ప్రతిభ కలిగి ఉండాలని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాన్రెడ్డి పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో మాంటిస్సోరి పాఠశాల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మంచి ప్రతిభ కనభంచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మారుమూల గ్రామల్లోని విద్యార్థులు సైతం అన్ని రంగాల్లోను తీసిపోకుండా ముందుకు వస్తున్నారన్నారు. జీవితంలో ప్రతి ఒక విద్యార్థు ఉన్నత స్థాయికి బేరేందుకు దోహదపడేది చదువున్నారు. సానుకూల దక్పథాన్ని కలిగి ఉంటే ఆలోచనలు సానుకూలంగా ఉంటాయన్నారు. విద్యార్థులు ప్రణాళికతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి పాఠశాల సీతాకు జార్జ్ డామస్, పాఠశాల కరస్పాండెంట్ మహేశీ యాదవ్, ప్రిన్సిపాల్ సుధాకర్రెడ్డి, వీఆర్ఎస్ నాయకులు, రమేషియాదవ్, నన్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాందేవ్ యాదవ్ తదితరులున్నారు.



## తెలంగాణ గురుకులాల భద్రత మన తల్లిదండ్రుల బాధ్యత

**టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** తెలంగాణ గురుకులాల భద్రత మన తల్లిదండ్రుల బాధ్యతని, టిజిపిఏ సామాజిక సమస్యలపై పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ మంజనాథ గార్డెన్స్ లో జరిగిన టి.జి.పి.ఏ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులాల్లో చదివే బిడ్డలకు మెరుగైన విద్య, ఆరోగ్యము, మౌలిక వసతులు, నూతన భవముల నిర్మాణం కోసం ముందడుగు వేస్తు వస్తున్న టి జి పి ఏ సంఘంను బలోపేతం చేస్తూ గురుకులాల్లో చదువుకునే మన బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి, సామాజిక సమస్యలపై, తెలంగాణ ప్రభుత్వం గురుకులాల అధికారుల అనుసందానంతో ముందుకు సాగుతూ పని చేస్తామని అన్నారు. తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల ఇంచార్జీ ఉప్పులేటి నరేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. టిజిపిఏ మంచిర్యాల జిల్లా నూతన కమిటిలో ఎన్నికైన వారిని వెల్లడించారు. జిల్లా అధ్యక్షులుగా గరిసే రవీందర్, ప్రధానకార్యదర్శిగా బియ్యాల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా కొండ సతీష్, బొల్లం పవన్ కుమార్, కోశాధికారిగా సాగే పోచయ్య, సంయుక్త కార్యదర్శులుగా గడ్డి శంకర్, శంకరీ జ్యోతి, దుర్గం లావణ్య, రామగిరి స్వామి, కార్యనిర్వహక కార్యదర్శులుగా అయిల్ల లక్ష్మణ్, సానగొండ సంపత్, మినుముల జనార్ధన్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు అభినందించి నియామక ఉత్తర్వులను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## మతసామరస్యానికి ప్రతీక నిజాముద్దీన్ దర్గా ఉర్సు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు పట్టణంలోని ప్రఖ్యాత సయ్యద్ హజరత్ నిజాముద్దీన్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ ముస్లిం తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. ఉర్సు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, ముస్లిం మత పెద్దలు లియాకత్ అలీ, వాజిద్ అలీ, హమీద్, అజ్మత్, ఇమ్రాన్, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి

**ప్రొఫెసర్ కోదండరామ్**

**షాబాద్, విశాల భారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలని ప్రొఫెసర్ కోందదరామ్, ఉద్యమకారుల ఫోరం పార్లమెంటు ఇంచార్జీ యాలాల మహేశ్వరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలో షాబాద్ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కుమ్మరి చెన్నయ్యలతో కలిసి ఫిబ్రవరి 4వ తేదిన చేవెళ్లలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభను హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమ కారులను అదుకోవలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఈదులపల్లి రాములు, ఉద్యమకారుల పోరం షాబాద్. మొయినాబాద్, చేవెళ్ల మండలాల అధ్యక్షులు కుమ్మరి చెన్నయ్య, మహిపాల్, మండల, కార్యదర్శి సత్యానందం, కుమార్, నాయకులు రామకష్ణ, శ్రీనివాస్ గౌడ్, శికుమార్ రమేష్, నర్సింహులు, తదితరులున్నారు.



## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి పట్టణంలో గత నాలుగు నెలలుగా మున్సిపాలిటీ కౌన్సిల్ మీటింగ్ జరగకపోవడం ఎలక్షన్స్ పూర్తయిన తర్వాత కూడా కౌన్సిల్ మీటింగ్ పెట్టకపోవడం వల్ల బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి తీర్మానాలు జరగలేదు. దీని వలన కొంతమంది పరిశుద్ధ కార్మిక సిబ్బందిని, నర్సరీ సిబ్బందిని గత కొన్ని రోజులుగా వారి పనులకు రావద్దని నిలిపివేసిన మున్సిపల్ అధికారులు వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు, నర్సరీ కార్మిక సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు నర్సరీ కార్మికులు స్థానిక కౌన్సిలర్లును ఆశ్రయించారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ని కలిసి వారి సమస్యల కోసం మాట్లాడి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్యల కోసం, కౌన్సిలింగ్ మీటింగ్ వెంటనే ఈనెల 27 తారీకున నిర్వహించి బెల్లంపల్లి పట్టణ, అన్ని వార్డుల సమస్యలను మున్సిపల్ కార్మికుల, నర్సరీ కార్మికుల సమస్యలను వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించి కార్మికులకు తగిన న్యాయం చేసి వారికి రావలసిన జీతాలను వెంటనే చెల్లించవలసిందిగా కమిషనర్ కి బెల్లంపల్లి పట్టణ కౌన్సిలర్లు వినతిపత్రం అందజేసారు.



## పటాన్ చెరులో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

**నిజాముద్దీన్ షహీద్ దర్గాలో కాట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ప్రార్థనలు**



**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు పట్టణంలోని హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మత కులాల కతీతంగా భక్తులు ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉర్సు సందర్భంగా దర్గాను దర్శించుకుని, ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే. నరసింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి ఆసిఫ్, నాయకులు రాజిరెడ్డి, అన్వర్ ఖురేషి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



## జక్కిడి శివ చరణ్ రెడ్డికి సన్మానం

**ఎల్బీనగర్ విశాలభారతి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ తరుపున ఆరు గ్యారెంటీల హామీలను ఇంటింటికి ప్రచారం చేసి,రాష్ట్రంలో 14,500అత్యధిక సభ్యత్వాలను నమోదు చేసి మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కిడి శివ చరణ్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షీ , టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి చేతుల మీదుగా గాంధీ భవన్ లో సన్మానించి అభినందించారు.



# ఉలగనాయగన్ కమల్ హాసన్ 'థగ్ లైఫ్' షూటింగ్ ప్రారంభం

ఉలగనాయగన్ కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు మణిరత్నం 1987లో విడుదలైన వారి కల్ట్ యాక్షన్ డ్రామా 'నాయకుడు' తర్వాత మళ్లీ కలిశారు. 36 సంవత్సరాల తర్వాత లెజెండ్స్ ఇద్దరు పాన్ ఇండియా మూవీ 'థగ్ లైఫ్' కోసం తిరిగి జతకట్టారు. ఇప్పటికే ఈ చిత్ర టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. ఈ రోజు సినిమా షూటింగ్ ప్రారంభమైయింది. సినిమా షూటింగ్ ప్రారంభమైనట్లు తెలియజేస్తూ ఒక ప్రత్యేక వీడియోను మేకర్స్ పంచుకున్నారు. ఈ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ లో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, జయంరవి, గౌతం కార్తిక్, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్య లక్ష్మి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హాసన్, మణిరత్నం కల్ట్ క్లాసిక్ కాంబోలో వస్తున్న చిత్రం కావడం, అలాగే పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ 'విక్రమ్' తర్వాత కమల్ హాసన్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో 'థగ్ లైఫ్' పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు వున్నాయి.

# 105 మినిట్స్ ఒక మంచి ఎక్స్ పెరిమెంటల్ మూవీ

**: బొమ్మకు శివ, సుమన్**



పుట్టింది పెరిగింది అంత హైదరాబాద్ బోడుప్పల్ లో. రియల్ ఎస్టేట్, కన్వెన్షన్ సెంటర్స్ బిజినెస్ లు ఉన్నాయి. సినిమాలంటే నాకు చాలా ప్యాషన్. ఎప్పటికన్నా ఒక సినిమా నిర్మించాలని కల ఉండింది అది సినిమాతో నెరవేరింది. రాజు నాతో 1 ఇయర్ నుంచి ట్రావెల్ చేస్తున్నారు. ఈ కథ విన్నప్పటి నుంచి కథ మీద ఇంట్రెస్ట్ బాగా ఎక్కువైంది. ఫస్ట్ సినిమా చేస్తే ఈ కథతోనే చేయాలనుకున్నాను. ముందు వేరే హీరోయిన్ అనుకున్నాము. తర్వాత ఈ కథకి హన్సిక సెట్ అవుతారని అప్రోచ్ అవ్వడం జరిగింది. ఆవిడ కూడా పాజిటివ్ గా రియాక్ట్ అయి ఒప్పుకున్నారు. ఒక కొత్త జోనర్ కొత్త ఎక్స్పరిమెంట్ తో రావాలనుకున్నాం అందుకే 105 మినిట్స్ కథ ని ఎంచుకున్నాం. సింగిల్ ఆర్టిస్ట్ సింగిల్ టేక్ అనే కాన్సెప్ట్ చాలా కొత్తగా అనిపించింది. నార్మల్ గా షూట్ కి 20 డేస్ పడితే ట్రైలర్ దాని ప్రాక్టీస్ చేసుకుని చేయడానికి 45 డేస్ పట్టింది. గ్లామర్ డాల్ కాబట్టే కొత్తగా చూపించాలి అనుకున్నాం హన్సిక గారు కూడా చేస్తాను అని ఒప్పుకోవడం చాలా పాజిటివ్ గా అనిపించింది. సినిమా మొత్తం ఒకటే క్యారెక్టర్ కానీ ఇంకో వాయిస్ వినిపిస్తుంది ఆ వాయిస్ కూడా పాన్ ఇండియా లెవెల్ లో ఉన్న యాక్టర్ హిందీలో మంచి నటుడు. ఆయన వాయిస్ వినిపిస్తూ ఉంటుంది. మైత్రి వాళ్లకి సినిమా ఇచ్చాము వాళ్ళ డిస్ట్రిబ్యూషన్ అండ్ రిలీజ్ గ్రాండ్ గా ప్లాన్ చేశారు.

# డబ్బింగ్ పనుల్లో బిజీగా పురుషోత్తముడు



శ్రీ శ్రీదేవి ప్రోడుక్షన్స్ బేనర్ లో రాజ్ తరుణ్ హీరో గా రామ్ భీమన దర్శకత్వం లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'పురుషోత్తముడు' చిత్రం రాజమండ్రి లో వేసిన భారి సెట్ లో టాకీ పూర్తి చేసుకున్న సంధర్భంగా 22న టైటిల్ రివీల్ పోస్టర్ ని విడుదల చేశారు. అయోధ్య రామజన్మభూమి ప్రాణప్రతిష్ట రోజు ఆదే సమయానికి టైటిల్ రివీల్ చేయడం ఆనందంగా ఉందని దర్శకుడు రామ్ భీమన తెలిపారు. నిర్మాతలు డా.రమేశ్ తేజావత్, ప్రకాష్ తేజావత్ మాట్లాడుతూ భారీ బడ్జెట్ తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో భారీ తారాగణం తో పాటు సంగీత దర్శకుడు గోపి సుందర్ స్వరపరచిన పాటలు తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయని, చిత్రం గొప్ప విజయం సాధించబోతుందని తెలిపారు. తన కెరీర్ లో పురుషోత్తముడు గొప్ప చిత్రం అవుతుందని కెమెరామెన్ పి.జి.విందా పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఈ సినిమా డబ్బింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది.

# ప్రణీత గ్లామర్ ఎటాక్



కన్నడ బ్యూటీ ప్రణీత సుభాష్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ బ్యూటీ కన్నడంలో పోకిరి రీమేక్ తో హీరోయిన్ గా కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2010లో ఏం పిల్లో ఏం పిల్లాడో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. నెక్స్ట్ సిద్ధార్థ్ కి జోడీగా బావ మూవీలో నటించింది. ఈ రెండు ఏవరేజ్ టాక్ తెచ్చుకున్నాయి. అనంతరం పెద్ద హీరోలతో సినిమాలలో సైడ్ రోల్స్ కూడా చేసింది. స్టార్ హీరోలతో మేయిన్ లీడ్ లో ఛాన్సులు రాకపోయినప్పటికి హీరోయిన్ గా ప్రణీత అందానికి మాత్రం మంచి మార్కులు పడ్డాయి. బావ మూవీ తర్వాత వరుసగా కన్నడ, తమిళ్ భాషలలో ప్రణీత హీరోయిన్ గా బిజీ అయిపోయింది. మళ్ళీ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో సెకండ్ హీరోయిన్ గా ఛాన్స్ వచ్చింది. చివరిగా ప్రణీత తెలుగులో ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాలో కనిపించింది. హిందీలోకి ఎంట్రీ ఇచ్చి హంగామా 2లో హీరోయిన్ గా సందడి చేసింది. ప్రస్తుతం ఆమె నటించిన రెండు సినిమాలు రిలీజ్ కి సిద్ధంగా ఉన్నాయి. కన్నడంలో ఒక మూవీ కాగా మలయాళంలో ఒక సినిమా ఉంది. ప్రణీతకి 2021లో బెంగుళూరుకి చెందిన వ్యాపారవేత్తతో పెళ్లయింది. ఆమెకి ఒక కూతురు కూడా ఉంది. అయిన ఏ మాత్రం వన్నె తగ్గని అందంతో సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. కూతురు పుట్టిన ఆమెలో ఉన్న బ్యూటీలో మాత్రం ఎలాంటి మార్పు లేదని ప్రణీత అందాలని చూసే నెటిజన్లు కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా అమ్మడు ఇన్ స్టాలో నడుము అందాలు చూపిస్తూ షేర్ చేసిన ఫోటో వైరల్ అవుతోంది. ఈ ఫోటోని ఏకంగా 1.63 లక్షల మంది లైక్ చేయడం విశేషం. దీనిని బట్టి ప్రణీత అభిమానులు ఎంత మంది ఉన్నారో అర్ధమైపోతుంది. అలాగే పెళ్లి తర్వాత కూడా హీరోయిన్ గా ఈ బ్యూటీకి అవకాశాలు వస్తూనే ఉన్నాయి. తెలుగు తెరపై మళ్ళీ ఈ అమ్మడుని హీరోయిన్ గా చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇతర భాషలలో బిజీగా ఉండటంతో ఎక్కువగా టాలీవుడ్ వైపు దృష్టి పెట్టలేదు. అలాగే సొంతంగా హోటల్స్ బిజినెస్ లోకి ప్రణీత అడుగుపెట్టి సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతోంది.

# 'అయలాన్' సినిమా థీమ్ పార్క్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది



**హీరో శివ కార్తికేయన్**

శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'అయలాన్'. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్. ఆర్. రవి కుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె. రాజేష్ నిర్మించగా... ఆస్కార్ పురస్కార గ్రహీత, లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 26న గంగ ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ద్వారా మహేశ్వర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. సినిమా విడుదల సందర్భంగా తెలుగు మీడియాతో శివ కార్తికేయన్ ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...

'అయలాన్' సినిమాలో ఇద్దరు హీరోలు ఉన్నారు. నేను ఓ హీరో అయితే... మరొక హీరో ఏలియన్. దర్శకుడు రవికుమార్ విజన్. 'అయలాన్' సినిమాలో 4500 వి.ఎఫ్.ఎక్స్ షాట్స్ ఉన్నాయి. రోబో, 2.ఓ సినిమాల్లో కంటే ఎక్కువ విజువల్ ఎఫెక్ట్స్ ఉన్న చిత్రం ఇది. మా బడ్జెట్ తక్కువ. పరిమిత నిర్మాణ వ్యయంలో గనుక సినిమా తీయగలిగితే మరింత పెద్ద కలలు కనవచ్చు అని అనిపించింది. అందుకే ఎక్కువ రోజులు పట్టిన తప్పకుండా ఈ సినిమా చేయాలని నిర్ణయించుకున్నాను. చిన్న చిన్న సందేహాలు అయితే ఉన్నాయి. నేను హాలీవుడ్ సినిమా పేరు చెప్పను కానీ... మేము తీసిన సన్నివేశం ఆ తర్వాత విడుదలైన ఓ సినిమాలో ఉంది. ఫాంటసీ సూపర్ హీరో ఫిలిం కాబట్టి కొన్ని కొన్ని సన్నివేశాలు మనం ముందు తీసినప్పటికీ... తర్వాత విడుదలైన కొన్ని సినిమాల్లో ఉండొచ్చు. అయితే... ఏలియన్ మనిషి మధ్య సన్నివేశాలు, వాళ్ళిద్దరి ఇంటరాక్షన్, అయలాన్ కోర్ పాయింట్ మీద ఇప్పటివరకు సినిమా రాలేదు. మా స్క్రిప్ట్ ఐడియా ఇప్పటికీ కొత్తగా ఉంది. ఒకవేళ మా దర్శకుడు కనక ఇప్పుడు స్క్రిప్ట్ రాస్తే స్క్రీన్ ప్లే మార్పులు ఏమైనా చేస్తాడేమో. తమిళనాడులో సినిమా చూసిన వాళ్ళు ఎవరు కథపై కంప్లైంట్స్ చేయలేదు. చాలా కొత్తగా ఉందని చెప్పారు. అది మా అదృష్టం.

# పింక్ చీర కట్టులో సొట్టబుగ్గల సుందరి



తెలుగు సినిమా ఝుమ్మంది నాదం తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ తాప్సి. రాఘవేంద్ర రావు మెచ్చిన ముద్దుగుమ్మ అవ్వడంతో మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా ఇండస్ట్రీలో ఆమెకు మంచి ఆఫర్లు లభించాయి. తెలుగు తో పాటు తమిళ్ లో కూడా ఈ అమ్మడు పలు సినిమాల్లో నటించి మెప్పించింది. సౌత్ లో మంచి సినిమాలు చేసిన ఈ అమ్మడు కమర్షియల్ గా బడా విజయాలను మాత్రం అందుకోలేక పోయింది. దాంతో మెల్ల మెల్లగా బాలీవుడ్ వైపు అడుగులు వేసింది. అక్కడ ఈ అమ్మడికి కాలం కలిసి వచ్చింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలకు పెట్టింది పేరు.. కేరాఫ్ అడ్రస్ అన్నట్లుగా నిలిచింది. హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేస్తూనే సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా ఈ అమ్మడు ఫిల్మ్ ఫేర్ కవర్ పేజీపై నిలిచింది. అందాలకు అడ్డా అయిన ఫిల్మ్ ఫేర్ కవర్ పేజీ పై మరింత అందంగా తాప్సి కనిపిస్తుంది. పింక్ చీర కట్టు లో ఆహా అనిపించేంత అందంగా ఈ అమ్మడు ఆకట్టుకుంది. ఇంత అందం ఈమెకే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తూ అందంను పొగడుతూ ఉన్నారు. ఇంత అందంగా ఉన్న తాప్సి ని తెలుగు ప్రేక్షకులు మిస్ అవుతున్నారు. ముందు ముందు అయినా మళ్లీ అవకాశాలు వస్తాయా అనేది చూడాలి.

# ఫిబ్రవరి 2న 'మెకానిక్' వరల్డ్ వైడ్ రిలీజ్



టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్పై మణిసాయితేజ-రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం 'మెకానిక్'. ముని సహేకర దర్శకత్వం వహించడంతో పాటు కథ, స్క్రీన్ప్లే, డైలాగ్స్, పాటలు కూడా రాశారు. ఎం. నాగ మునెయ్య (మున్నా) నిర్మాత. నందిపాటి శ్రీధర్రెడ్డి, కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు. ఫిబ్రవరి 2న విడుదల కానున్న ఈ చిత్రం ఆడియో సూపర్హిట్ అయింది. టి`సిరీస్ ద్వారా విడుదలైన ఆడియో 10 మిలియన్లకు దగ్గరగా వెళ్లి రికార్డు సృష్టిస్తోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఆడియో సక్సెస్మీట్ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత లక్ష్మి భూపాల, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిర్మాత మున్నా మాట్లాడుతూ... సినిమాలంటే నాకున్న ప్యాషన్ ఇక్కడిదాకా తీసుకొచ్చింది. మంచి జీతం వచ్చే ఉద్యోగాన్ని కూడా వదిలిపెట్టి ఈ సినిమా నిర్మాణాన్ని చేపట్టాను. అది రిస్క్ అని నాకూ తెలుసు. కానీ ఇప్పుడు మా సినిమా ఆడియో టి`సిరీస్ వంటి ప్రఖ్యాత సంస్థ తీసుకోవడం, వారి చార్ట్బస్టర్లో మా 'మెకానిక్' ఆడియో దూసుకు పోవడంతో ఆ రిస్క్కు తగిన ఫలితం దక్కింది అనిపిస్తోంది. మా సహ నిర్మాతలు నందిపాటి శ్రీధర్రెడ్డి, కొండరాశి ఉపేందర్ల సహకారం వల్లనే మంచి సినిమా నిర్మించగలిగాను. వారికి నా థ్యాంక్స్. వారి సహకారం వల్లనే మా మెకానిక్ సినిమాను ఫిబ్రవరి 2న వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేస్తున్నాం "అని అన్నారు. దర్శకుడు ముని సహేకర మాట్లాడుతూ... మంచి చిత్రం రావాలంటే మంచి నిర్మాత దొరకాలి. నాకు మంచి నిర్మాతలే కాదు.. గట్స్ ఉన్న నిర్మాతలు దొరికారు. దేనికి ఎంత అవుతోంది అని ఆలోచించకుండా ఖర్చుపెట్టారు. వినోద్ యాజమాన్యగారు పాటల విషయంలో తన స్వంత సినిమా అన్నట్టుగా ప్రాణం పెట్టి పనిచేశారు. తన రెమ్యునరేషన్ గురించి ఆలోచించకుండా మంచి పాటలు రావటానికి మాచేత ఖర్చు పెట్టించారు. ఇందుకు ఉదాహరణ సిద్శ్రీరాం గారు మా సినిమాలో ఓ పాట పాడటం. ఆ పాట ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ వగైరా ఛానల్స్లో 10 మిలియన్ల వ్యూస్కి దగ్గరై ట్రెండింగ్ లో ఉంది...నా తొలి సినిమా విడుదలకు ముందే ఆడియో మంచి సక్సెస్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. హీరో, హీరోయిన్లు కూడా చక్కగా సూటయ్యారు. మంచి మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా. తనికెళ్ల భరణిగారు అందించిన సహకారం మరువలేనిది. ఆడియో లాగే సినిమా కూడా ఫిబ్రవరి 2న రిలీజ్ అయి, మా అందరికీ మంచి విజయాన్ని అందిస్తుంధని ఆశిస్తున్నా" అన్నారు.

# పోస్ట్ ప్రొడక్షన్ లో ముఖ్యగమనిక



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా నటిస్తోన్న సినిమా ముఖ్య గమనిక. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లావణ్య హీరోయిన్గా నటిస్తోంది. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ `ఆ కన్ను చూపుల్లోనా..`కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా రిలీజైన ముఖ్య గమనిక టీజర్ యూట్యూబ్లో 12లక్షలకి పైగా వ్యూస్ సాధించింది. దీంతో ప్రేక్షకుల్లో ట్రైలర్పై మరింత ఇంట్రెస్ట్ క్రియేటైంది. ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపకుంటోంది. ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్గా ట్రైలర్ని రిలీజ్ చేసి..ఇక ఫిబ్రవరి మూడో వారంలో సినిమాని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు..ఈ సందర్భంగా.. నిర్మాత రాజశేఖర్ మాట్లాడుతూ.. 'మా బేనర్లో రూపొందుతున్న ఫస్ట్మూవీ ముఖ్యగమనిక`ప్రమోషనల్ కంటెంట్కి వస్తోన్న రెస్పాన్స్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాం. ఫస్ట్సింగిల్ను దర్శకుడు బాబీగారు రిలీజ్ చేయగా టీజర్ను దర్శకుడు మారుతి విడుదల చేశారు. త్వరలో మరో సెలబ్రిటీ ట్రైలర్ను లాంచ్ చేయనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నాయి. అతి త్వరలో విడుదల తేధిని ప్రకటిస్తాం. తప్పకుండా మా టీమ్ అందరకీ బెస్ట్ డెబ్యూ మూవీ అవుతుందని ఆశిస్తున్నాను` అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.